సూర్య
నేటి దినపత్రిక
కర్నూలు | నంద్యాల
బుధవారం | 08 నవంబర్ 2023 | పేజీలు 8









### నేడు జిల్లాకు
### బీజేపీ అధ్యక్షురాలు
# పురందేశ్వరి రాక

- కేంద్ర సహాయ మంత్రి దేవ్‌సిన్హా చౌహాన్ పర్యటన
- ప్రవాస్ యోజనలో భాగంగా జిల్లాకు రాక

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి దేవుసిన్హ్ చౌహాన్‌లు బుధవారం కర్నూలు జిల్లాలో మిగతా 2లో

### మురుగునీటి శుద్ధి కేంద్రాలు
# శాశ్విత అభివృద్ధా?



మాట్లాడుతున్న ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన

- పైప్‌లైన్‌తో తాగునీటి సమస్య పరిష్కారమా
- చేస్తున్న అభివృద్ధిపై విమర్శలా
- వచ్చే నెలలో నేషనల్ లా యూనివర్శిటీ ప్రారంభం
- రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



మాట్లాడుతున్న బుగ్గన

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వ హయంలో నగరంలోని జమ్మిచెట్టు దగ్గర, హంద్రీ నదిలో ఒకటి మురికినీటిని శుద్ధి చేయడానికి రూ. 130కోట్లతో శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు చేసి కొంతమేరకు పనులు చేస్తే అంతలోగానే ఎన్నికలు రావడంతో ఆ పనులు నిలిచిపోయాయి. వాటినే రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి నగరంలో జరుగుతున్నశాశ్వత పనులు చేపడుతున్నామని చెప్పడం మిగతా 6లో

- కంటి తుడుపు చర్యగా కరువు మండలాల ప్రకటన
- రైతు సమస్యలపై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు
- కరవు మండలాల ఎంపికలో కరువైన శాస్త్రీయత
- కర్నూలులో కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ ధర్నా



# కరువుపై కాంగ్రెస్ రైతు గర్జన



**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి** రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ కాంగ్రెస్‌పార్టీ కర్నూలులో రైతు గర్జన పేరుతో ర్యాలీని నిర్వహించింది. ఎద్దుల బండ్లతో రైతులు ర్యాలీలో పాల్గొన్నారు. హస్తం గుర్తున్న మూడు రంగుల జండాలు పట్టుకున్న కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు, రైతులు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సుదీర్ఘకాలం తర్వాత కర్నూలు నగరంలో కాంగ్రెస్‌పార్టీ జండాలు కనిపించడం విశేషం. మంగళవారం స్థానిక రాజ్‌విహార్ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించిన మిగతా 2లో

### బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను
### అందలం ఎక్కించిన ఘనత
# ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌దే

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్ :** బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను అందలం ఎక్కించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఉప ముఖ్యమంత్రి అంజాద్‌భాష, నారాయణస్వామిలు అన్నారు. మంగళవారం ఆళ్లగడ్డలో సామాజిక సాధికార బస్సు యాత్రలో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా స్థానిక మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో మాట్లాడారు. ముందుగా ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉత్తరాంధ్ర కోస్తాంధ్ర



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రులు అంజాద్ భాష, నారాయణస్వామి

### - మేము చేసిన అభివృద్ధి చెప్పేందుకే
# బస్సుయాత్ర

రాయలసీమలో సామాజిక సాధికార యాత్రకు జనం నీరాజనాలు పలుకుతున్నారన్నారు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిన సామాజిక సాధికారిక నినాదాన్ని పార్టీలు ప్రచారం కోసమే ఉపయోగించుకున్నాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నినాదాన్ని విధానంగా చేసి చూపించారన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలను గతంలో రాష్ట్రాన్ని మిగతా 2లో

### తెదేపాదే అధికారం...
# జగన్‌కు జైలు పయనం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి

- చంద్రబాబుపై కేసులకు ప్రజల మద్దతు
- కర్నూలు జిల్లా అంతా కరువు ప్రకటించాలి
- సాగునీటి ప్రాజెక్టులు... ఉద్యోగావకాశాలు ఎక్కడ
- వైకాపా పాలనలో అన్ని స్కాంలే.. ప్రజలకు ఎక్కడ స్కీంలు
- సిబిఐ బాబుకు ఒక్కటేనా.. అవినాష్‌కు ఏది..?
- ఎమ్మిగనూరులో కోట్ల రాఘవేంద్ర అరంగ్రేటంపై మౌనం
- బాబు ఆశీస్సులతో పోటీలో ఉన్నట్లు సాంకేతాలిచ్చిన కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి

7లో

### విధుల పట్ల నిర్లక్ష్యం
# ఇరువురు ఉపాధ్యాయులు సస్పెండ్

- బెంచీలు ఉన్నా విద్యార్థుల చదువు బయటే
- ఉపాధ్యాయులు సొంత పనులపై బయటకు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** విద్య, వైద్యంపై రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను చేపడుతూ నాడు నేడు కింద అభివృద్ధి పనులు చేపడుతుంటే మిగతా 2లో



చిన్నారులను అడిగి తెలుసుకుంటున్న జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డి

సూర్య



# కరువుపై కాంగ్రెస్ రైతు గర్జన

(మొదటిపేజీ తరువాయి)

రైతు గర్జనకు ఏపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, ఏఐసిసి సభ్యుడు ఎన్.రఘువీరారెడ్డి, ఏపిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి, ఏపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి, నంద్యాల, కర్నూలు జిల్లాల డిసిసి అధ్యక్షులు జె.లక్ష్మీనరసింహయాదవ్, కె.బాబురావు తదితరులు హాజరయ్యారు. ర్యాలీకి రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ర్యాలీ కలెక్టరేట్ చేరుకున్న అనంతరం అక్కడ రైతులనుద్దేశించి కాంగ్రెస్‌పార్టీ నేతలు మాట్లాడుతూ కరవు మండలాల ప్రకటన కేవలం కంటితుడపు చర్యగా చేపట్టిందని ప్రభుత్వ తీరును నిరసించారు. కరవు మండలాలను పునర్ ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించేందుకు ఆలస్యమవు తోందన్న దాంతో హడావుడిగా కరవు మండలాలను ప్రభుత్వం ప్రకటించిందని వారు విమర్శించారు. అప్పటికీ ఒకరోజు ఆలస్యంగా కరవు మండలాలను ప్రకటించిందని వారు గుర్తు చేశారు. దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధ,గా కరవు పరిస్థితులు నెలకొన్నాయని, రైతాంగం చేసేందుకు పని లేక వలసలు పోతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కేవలం ఎనిమిది జిల్లాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదైందని, మిగిలిన జిల్లాల్లో సగటు వర్షం కూడా కురవలేదని, వరుణుడిని నమ్ముకుని విత్తు వేసిన రైతులు చిత్తయిపోయారని వారు చెప్పారు. రైతాంగం కోట్ల రూపాయల పంట నష్టపోయిందని వారు చెప్పారు. వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కరవు మండలాల ప్రకటనలో శాస్త్రీయత కరవైందని వారు అన్నారు. భూగర్భ జలాలున్న చోట కూడా విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంటలు ఎండిపోయాయని కాంగ్రెస్‌పార్టీ నేతలు చెప్పారు. కర్నాటక ప్రభుత్వం కేంద్రబృందాలు రాకముందే నివేదికలు సిద్ధం చేస్తే ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం రైతు సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరించిందని వారు ఆరోపించారు.




నంద్యాల, కర్నూలు జిల్లాల డిసిసి అధ్యక్షులు లక్ష్మీనరసింహయాదవ్, బాబురావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో నెలకొన్న కరవు పరిస్థితులు రైతులను దయనీయ పరిస్థితుల్లోకి నెట్టాయని, అప్పులు చేసి సాగు చేసిన పంటలు ఎండిపోవడంతో రైతులు బలవనర్మణాలకు పాల్పడే ప్రమాదం ఉందని, దీన్ని నివారించేందుకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే జిల్లాలోని పశ్చిమ ప్రాంతం వలసలతో ఖాళీ అయ్యిందని, గ్రామాల్లో వృద్ధులు, పిల్లలు తప్ప ఇంకెవరూ లేరని వారు పేర్కొన్నారు. తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో వ్యవసాయ రుణాలను వెంటనే మాఫీ చేయాలని, కొత్తగా పంట రుణాలను ఇవ్వాలని, కరవు సహాయక చర్యలను యుద్ధప్రాతిపదికన చే పట్టాలని, ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా రైతులు ప్రోత్సహించాలని, ఉపాధి పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టి వలసలు నివారించాలని, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని, పంట నష్టపరిహారంగా వెంటనే ఎకరాకు 50వేల రూపాయలు ఇవ్వాలని, వ్యవసాయ రంగానికి విద్యుత్ కోతలు లేకుండా చూడాలని, పశువులకు అవసరమైన పశుగ్రాసాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కరవు పరిస్థితుల కారణంగా ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకునేందుకు ఒక్కో కుటుంబానికి 25లక్షల రూపాయలు ఇవ్వాలని, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రులు జెడి శీలం, చింతమోహన్, ఏపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగ గౌతం, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాంతియాకుమారి, కిసాన్‌సెల్ అధ్యక్షులు జెట్టి గురునాథం, ఏపీసీసీ ప్రధాన కార్యదిర్శ అంబటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాకు బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి రాక

(మొదటిపేజీ తరువాయి)

పర్యటించనున్నారు. ప్రసవ్ యోజనలో భాగంగా వారు పలు కార్యక్రమాల్లో పాల్గొనున్నారు. మంగళవారం రాత్రి కర్నూలుకు చేరుకొని నగరంలో బస చేస్తారు. బుధవారం ఉదయం 8.00గంటలకు కార్యకర్త ఇంట్లో అల్పాహారం అనంతరం 8.30గంటలకు జగన్నాథగట్టుపై ఆలయానికి వెళ్తారు. 9.00గంటలకు ఆలయంలో పూజలు నిర్వహించుకొని 10.00గంటలకు ట్రిపుల్‌ఐటీ డీఎంను సందర్శిస్తారు. అనంతరం 10.20గంటలకు మీడియాతో మాట్లాడారు. అనంతరం 11.00గంటలక కోడుమూరుకు బయలుదేరుతారు. 11.15గంటలకు ఫోటో ఎగ్జిబిషన్‌ను సందర్శిస్తారు. అనంతరం 11.30గంటలకు కోడుమూరులో శక్తి కేంద్రాలు ప్రముఖులు, బూత్ అధ్యక్షులతో సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2గంటల వరకు భోజనవిరామం, అనంతరం 2.30గంటల నుంచి 3.30గంటలకు జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహిస్తారు. ఆ తర్వాత 4.00గంటల నుంచి రాష్ట్ర ప్రభుత్వం నాసిరకం మద్యం సేవించి మరణించిన కుటుంబాలను పరామర్శిస్తారు. అనంతరం పురందేశ్వరి కడపకు పయనమవుతారు. కేంద్ర సహాయ మంత్రి చౌహాన్ కర్నూలుకు చేరుకొని కార్యకర్త ఇంట్లో బస చేస్తారు. 9న ఉదయం అల్పాహారం తీసుకొని హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్తారు.

## టిడిపిలో చేరిన త్యాగరాజు కాలనీ వాసులు



మాజి ఎమ్మెల్యే బుడ్డా సమక్షంలో టిడిపిలో చేరిన దృశ్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని త్యాగరాజు కాలనీకి చెందిన దాదాపు 100 కుటుంబాలు మాజి ఎమ్మెల్యే బుడ్డా సమక్షంలో టిడిపి చేరారు. మంగళవారం బుడ్డా రాజశేఖర్ రెడ్డి మేడం శ్రీనివాస్ యాదవ్, పెరుమాళ్ల డేవిడ్, అనిల్‌కుమార్, రమేష్, బాస్కర్, సుహాసిని, మాధవి, సుజాతలతో పాటు 100 కుటుంబాలను టిడిపి ఖండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు బుడ్డా మాట్లాడుతూ వైసిపి పాలనతో విసుగుచెందిన ప్రజలు చైతన్యవంతులై టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పార్టీలోకి వలసలు మొదలయ్యాయని అన్నారు. ఒక్కచాన్స్‌తో అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలను ముప్పుతిప్పలు పెడుతున్న జగన్‌కు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నిరంకుశ పాలన సాగిస్తున్న రౌడి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలనే సంకల్పంతోనే టిడిపిలో చేరుతున్నారని అన్నారు. వైసిపికి ఓటమి భయ ం పుట్టుకుందని, రానున్న ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో అఖండ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వేణు, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కలిముల్లా, నాయకులు కొప్పరపు రవిప్రసాద్, అబ్దుల్లాపురం బాష, నాగూర్‌ఖాన్, రాజారెడ్డి, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గన్నారు.

## విద్యార్థులకు యూనిఫాం అందజేత




యూనిఫాం అందజేస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** స్కౌట్ అండ్ గైడ్స్ థ్యాంక్స్ ఫౌండేషన్ సందర్భంగా నూతనంగా ఎంపికైన 32మంది విద్యార్థులకు యూనిఫామ్ అందజేసినట్లు బాలభారతి ప్రిన్సిపాల్ క్లైమెంట్ సత్యబాబు తెలిపారు. మండలంలోని మండల పొదుపు సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బాలభారతి స్కూల్‌లో చదువుతన్న విద్యార్థులకు యూనిఫాం అందజేశామన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సావ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం

## ఇరువురు ఉపాధ్యాయులు సస్పెండ్

(మొదటిపేజీ తరువాయి)

ఇరువురు ఉపాధ్యాయులు మాత్రం తమకు ఏమీ పట్టనట్లు బెంచీలు ఉన్నా విద్యార్థులను పాఠశాల ఆవరణంలో కింద కూర్చోపెట్టడం చూస్తుంటే ఆ ఉపాధ్యాయులకు ఎంత నిర్లక్ష్యంగా ఉంటున్నారో తెలుస్తున్నది. వివిరాల్లోకి వెళితే నూనెపల్లెలోని పొట్టి శ్రీరాములు మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డి ఆకస్మికంగా ఉదయం 11గంటలకు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో విస్మయానికి గురిచేసే విధంగా ఇరువురు ఉపాధ్యాయులు ప్రసాదరావు, శ్రీనివాసనాయక్‌లు విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా అలాగే వదిలేసి బయటకు వెళ్లిన విషయాన్ని విద్యార్థులను, ఇతరులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలో బెంచీలు ఉన్నా పాఠశాల ఆవరణలో విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకుని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎటువంటి అనుమతి లేకుండా విద్యార్థులను వదిలేసి విధుల పట్ల పూర్తి నిర్లక్ష్యాన్ని వహించడంతో ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



బెంచీలు ఉన్నా విద్యార్థులను బయట కూర్చోబెట్టిన ఉపాధ్యాయులు

ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమకు కేటాయించిన విధులను తూచ తప్పకుండా నిర్వర్తించాలని విద్యార్థుల క్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని నిర్లక్ష్యం వహించే ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసకుంటామని హెచ్చరించారు. తనిఖీల్లో మండల విద్యాశాఖాధికారి బ్రహ్మం ఉన్నారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను అందలం ఎక్కించిన ఘనత

# ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌దే

(మొదటిపేజీ తరువాయి)

ఏలినపార్టీలు కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశాయని,వారిని ఎవరు ఆదుకోలేదన్నారు.మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెనకబడిన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలను బ్యాక్ బోన్స్ గా పరిగణించి వారిని రాజ్యాధికారం వైపు నడిపించారన్నారు. సింహ భాగంలో నవరత్నాలు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు దక్కాయని అన్నారు. ఉప ముఖ్యమంత్రులుగా, రాజ్యసభ సభ్యులుగా, ఎమ్మెల్యేలుగా ఎక్కువ శాతం దామాషా ప్రకారం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. సాహసోపేతమైన నిర్ణయాన్ని మన ముఖ్యమంత్రి తీసుకున్నారన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకు రావడమేసామాజిక సాధికార బస్సు యాత్ర ముఖ్య ఉద్దేశం అన్నారు టిడిపి 14 సంవత్సరాలుగా బీసీలను చెప్పుకున్నదే గాని వారికి న్యాయం చేయలేదన్నారు. ఆదరణ లాంటి పథకాలతో వారిని కులవృత్తుల్లోనే మగ్గే విధంగా తెలుగుదేశం పార్టీచూసిందన్నారు. ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ అట్టడుగున ఉన్న మా వర్గాలను తన సొంతంగా భావించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తమను పైకితెచ్చారన్నారు. జగన్మోహన్ రెడ్డి వచ్చినట్లుగా భావించి సామాజిక సాధికార బస్సు యాత్రకు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారన్నారు. వివిధ పథకాల ద్వారా వచ్చే లబ్ధిని నేరుగా అర్హులైన వారి బ్యాంకు ఖాతాలో జమ చేసిన ఘనత ముఖ్యమంత్రిదే అన్నారు. పేదవారు బాగుండాలని జగన్ మోహన్ రెడ్డి తపన అన్నారు. ఓట్లు, పదవుల కోసం జగన్ తాపత్రయ పడరన్నారు. ఎన్టీఆర్ నుంచి పార్టీ గుంజుకున్న ఘనత చంద్రబాబు అన్నారు. చంద్రబాబు మహా దరిద్రుడని ఆయన ఆరోపించారు. ఆయన వెంట ఉండేది మోసగాళ్ళు, అవినీతిపరులు అని నారాయణస్వామి విమర్శించారు. ఎమ్మెల్యేలను కొనే ఘనత చంద్రబాబు దన్నారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రిలను ప్రజలు నేరుగా ఎన్నుకునేలా విధానం రావాలని ఆయన అభిప్రాయ పడ్డారు. రాష్ట్రంలో పాత్రికేయులకు మూడు సెంట్ల స్థలం ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారన్నారు. విజయనగరం ఎంపీ బెల్లాల చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులు, పేదలు రెండే కులాలన్నారు. పేదలను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతోనే వారి పిల్లలు చదువుకునేందుకు నాడు-నేడు కింద సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు న్యాయం జరగాలంటే రానున్న 2024 ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాలన్నారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి సంక్షేమంను దృష్టిలోఉంచుకొని వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఉప ముఖ్యమంత్రులు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నంద్యాల ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బ్రిజెంద్రారెడ్డి, ఏపీ జిల వనరుల శాఖ గౌరవ సలహాదారు గంగుల ప్రభాకరరెడ్డి,ఆళ్లగడ్డ నియోజకవర్గ ఇంచార్జి నరసింహారెడ్డి, విజయ డైరీ చైర్మన్ ఎస్వి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్, ఆళ్లగడ్డ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వరలక్ష్మి, రాష్ట జల వనారుల శాఖ డైరెక్టర్ కర్రాగిరిజ, హర్షవర్ధన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

# సూదేపల్లిలో మద్యం తాగి ర్యాంకర్ ఎస్సై హల్‌చల్..

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సూదేపల్లి గ్రామంలో సోమవారం రాత్రి మద్యం తాగి ర్యాంకర్ ఎస్సై నాగరాజు పురువీధులలో బూతులు తిడుతూ హల్‌చల్ సృష్టించిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..నంద్యాలలోని పోలీస్ డిపార్ట్మెంట్లో ర్యాంకర్ సబ్ ఇన్స్పెక్టర్గా పని చేస్తున్న నాగరాజు తన మనవరాలి పుట్టిన రోజు సందర్భంగా సోమవారం రాత్రి తన సొంత గ్రామమైన సూదేపల్లి కి వచ్చాడని, పుట్టినరోజు వేడుకల్లో భాగంగా మద్యం సేవించి అసభ్య పదజాలతో ఇంటి పక్కన ఉన్నఅచ్చయ్య,తిమ్మమ్మలనుబూతులు తిడుతుండగా అచ్చయ్య ,తిమ్మమ్మ మా ఇంటి వద్దకు వచ్చి ఎందుకు అరుస్తున్నావని నాగరాజును వారించారు. గొడవ పెద్దగా కావడంతో నాగరాజు తమ్ముళ్లు శివరాముడు, నాగేంద్ర, రాముడు వారి కుమారులు వచ్చి అచ్చయ్య,తిమ్మమ్మల పైదురుసుగా ప్రవర్తించి మూకుమ్మడిగా దాడి చేసి గాయపరిచినట్లు పోలీసులు తెలిపారు. స్థానికులు వెల్దుర్తి పోలీసు వారికి సమాచారం అందించడంతో పోలీసు వారు సూదేపల్లి గ్రామానికి చేరుకొని అక్కడ పరిస్థితిని చక్క పెడుతుండగా మద్యం మత్తులో ఉన్న నాగరాజు స్థానిక పోలీసులపై కూడా దురుసుగా ప్రవర్తించినట్లు సమాచారం. పరిస్థితి ఎంతకి సర్దుమునగక పోవడంతో పోలీసులు వెల్దుర్తి ఎస్ఐ పి. చంద్రశేఖర్ రెడ్డి సమాచారం అందజేశారు.సమాచారం అందుకున్న వెల్దుర్తి ఎస్.ఐ తన సిబ్బందితో సుదేపల్లి గ్రామానికి చేరుకొని ఇరువర్గాలను సర్ది చేప్పారు. ఈ విషయంపై వెల్దుర్తి సి.ఐ ఎం. సురేష్ కుమార్ రెడ్డి మంగళవారం సాయంత్రం సూదేపల్లి గ్రామాన్ని సందర్శించి సోమవారం రాత్రి జరిగిన సంఘటన పూర్వ పరాలు ఇరువర్గాలతో అడిగి తెలుసుకున్నారు. ఈ గొడవకు గతంలో వీరి మధ్య ఉన్న మనస్పర్ధలే కారణమని ఎస్సై తెలిపారు. నాగరాజు పై అచ్చయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి. చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.



ర్యాంకర్ ఎస్సై నాగరాజు ( ఫైల్ ఫోటో)

# పశు విజ్ఞాన బడితో రైతులకు ఎంతో మేలు..




**పాములపాడు, మేజర్ న్యూస్ :** పశు విజ్ఞాన బడితో రైతులకు ఎంతో మేలు కలుగుతుందనిపశువైద్యాధికారి భాస్కర్ అన్నారు. మండలంలోని బానకచర్ల గ్రామంలో పశువైద్యాధికారి భాస్కర్ పశు విజ్ఞన బడి కార్యక్రమం నిర్వహించారు.ఆవులకు.గొర్రెలు, మేకలు యాజమాన్య పద్ధతులు, కోళ్ల పెంపకంపై రైతులకు అవగాహనకల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పశు సంరక్షణపై రైతులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వ్యాధులు ప్రబలకుండా టీకాలు కచ్చితంగా వేయించాలన్నారు. ఆస్పత్రికి రాలేని స్థితిలో ఉండే మారుమూల ప్రాంత పశువులకు సైతం మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో సంచార పశు వైద్య శాలలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. 1962 కాల్ చేసి అంబులెన్స్‌లు వినియోగించుకోవాలని రెండు సంవత్సరాల ఐదు వందలు చెల్లించి పశు మత్స్య దర్శిని పుస్తకాన్ని తీసుకోవచ్చని సూచించారు పశు కిసాన్ క్రెడిట్ కార్డులు బ్యాంకుల ద్వారా రైతులకు అందిస్తున్నారని తద్వారా రైతులు రూ 1.60.000 వరకు పాడి పశువుల పోషణ కోసం తక్కువ వడ్డీతో లోన్లు అందిస్తున్నామని తెలిపారు ఈ అవకాశాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర లు రైతులు పాల్గొన్నారు.

# రీసర్వేను సమర్ధవంతంగా చేపట్టండి..!

- సచివాలయ ఉద్యోగులు పూర్తి అవగాహనతో రంగంలోకి దిగాలి
- ఎవరూ వేలెత్తి చూపకుండా సర్వే జరగాలి
- రాష్ట్ర భూ సర్వే స్పెషల్ ఆఫీసర్ సుబ్బారావు వెల్లడి

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ః** భూముల రీ సర్వేను ఉద్యోగులు ఏలాంటి తప్పులు జరగకుండా సమర్ధవంతంగా చేపట్టాలని రాష్ట్ర భూ సర్వే స్పెషల్ ఆఫీసర్ సుబ్బారావు సూచించారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో 'జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్షా పథకంపై' పట్టణంలోని సచివాలయ ఉద్యోగులకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు ముందుగా రీసర్వేకు సంబంధించిన నియమనిబంధనలపై పూర్తి అవగాహన చేసుకొని రంగంలోకి దిగాలని సూచించారు. ఫీల్డ్ మెజర్‌మెంట్ బుక్(ఎఫ్ఎంబీ), ఆర్ఎస్ఆర్‌పై అవగాహన పొందడంతో పాటు సచివాలయం పరిధిలో ఎన్ని సర్వే నెంబర్లు ఉన్నాయి, ఎన్ని ఎకరాల భూమి ఉంది, అందులో ప్రైవేట్, ప్రభుత్వ భూములు ఎన్ని, రోడ్లు,డ్రైనేజీలు,పాఠశాలలు, పార్కులకు ఎన్ని ఎకరాల భూమిని వినియోగించడం జరిగింది



మాట్లాడుతున్న భూసర్వే స్పెషల్ ఆఫీసర్ సుబ్బారావు

లాంటి వివరాలు ప్రతి ఉద్యోగి వద్ద సిద్దంగా ఉండాలన్నారు. అలాగే తప్పనిసరిగా రీసర్వే గెజిట్ కాపీ, జీవో నెంబర్ 368కి సంబంధించిన పత్రాలను చే తభూని సర్వేకు వెళ్లాలని సూచించారు. ప్రజలు ఏ ఆధారంతో తమ ఆస్తులపై సర్వేకు వచ్చారని అడిగితే అన్ని పత్రాలను వారికి చూపి అవగాహన కలిగించాలన్నారు.ప్రజలనుపూర్తిస్థాయిలోసంతృప్తి పరిచేలా, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపేలా రీసర్వే ఉండాలని స్పష్టం చేశారు. సర్వే చేస్తున్నప్పుడు ఉత్పన్నమైన సమస్యలను అత్యంత ప్రణాళికా బద్ధంగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. ఈ సర్వే ద్వారా రెవెన్యూ వ్యవస్థ పూర్థి స్థాయిలో ప్రక్షాళన అవడంతో పాటు రికార్డులు, డేటా స్వచ్ఛీకరణ జరుగుతుందని వెల్లడించారు. 100ఏళ్ల తరువాత భూముల రీసర్వే జరుగుతోందని, మరో 100 ఏళ్ల పాటు మీరు తయారు చేసే డేటా పదిలంగా ఉంటాలంటే ఏలాంటి తప్పులు జరగకుండా సర్వేను చేపట్టాలని సూచించారు. సమగ్ర సర్వే ద్వారా భూ యజమానుల హక్కులను తరతరాలు కాపాడటంతో పాటు ఆక్రమణలు, కబ్జాలు, రికార్డుల్లో అవకతవకలు లాంటి వాటికి పూర్తి స్థాయిలో అడ్డుకట్ట పడుతుందన్నారు. రీ సర్వే తరువాత ఎఫ్ఎంబీ, ఆర్ఎస్ఆర్ వంటి రికార్డులు ఉండవని, కేవలం ప్రాపర్టీ పార్శిల్ మ్యాప్(పీపీఎం) మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతి ప్రాపర్టీకి ఒక మ్యాప్ తయారు అవుతుందని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ మూర్తి, టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, స్థానిక మున్సిపల్ కమీషనర్ గంగిరెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ బేబి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ గోపాలకృష్ణ, పట్టణ సర్వేయర్ నాగేంద్ర, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రైతులకు పంటనష్ట పరిహారం ఇవ్వాలి - టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డి

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ లో వర్షాలు రాకపోవడంతో పంటలు పండకపోవడంతో పెట్టిన బడులు రాక రైతులు నానా అవస్థలు పడుతున్నారని, రైతులకు పంటనష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని టీడీపీ ఇంచార్జ్ తిక్కారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంత్రాలయం మండల పరిధిలోని చట్నేపల్లి, మాధవరం గ్రామాల్లో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆ గ్రామాల ప్రజలు, నాయకులు తిక్కారెడ్డిని స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ ప్రభుత్వంలో యువతకు ఉద్యోగాలు లేక నానా అవస్థలు పడుతున్నారన్నారు. గ్రామాల్లో కనీసం మౌళిక వసతులు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనను గెలిపిస్తే గ్రామాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. చంద్రబాబు చెప్పిన సంక్షేమ పథకాల గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, ఎల్లారెడ్డి, హనుమంతు, సూగూరు భాస్కర్‌రెడ్డి, చట్నేపల్లి తిక్కస్వామి, ఈరన్న, చావిడి వెంకటేష్, సల్మాన్‌రాజు, చిదానంద, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# హుండీ దొంగలు అరెస్టు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :**

కర్నూలు జిల్లాలో ఆలయాల్లో హుండీలలో దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలను అరెస్టు చేసినట్లు తాలూకా సీఐ శ్రీరామ్ తెలిపారు. జోగుళాంబ గద్వాల జిల్లాకు చెందిన మల్లెపోగు బాబు, కురువ వీరేష్, షాకీర్, వడ్డె శివరాజు, తెలుగు శివచరణ్‌లు ముఠాగా ఏర్పడి హుండీలను చోరీ చేస్తున్నట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసుకొని మంగళవారం తాలూకా సీఐ శ్రీరామ్ తన సిబ్బంది ఎస్ఐలు రామయ్య, బాలనరసింహులు, షామీర్‌బాష, రఫి, ఏఎస్ఐ ఆచారి, హెడ్ కానిస్టేబుల్ రామక్రిష్ణ, కానిస్టేబుల్ ప్రసాద్, భాస్కర్‌తో 5మంది దొంగలను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 2. 20లక్షలు విలువ చేసే వస్తువులను, కారున స్వాధీనం చేసుకున్నారు.

# క్రికెట్ బెట్టింగ్‌రాయుళ్లు అరెస్టు

- రూ. 2లక్షలు స్వాధీనం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు 3వ పట్టణ పోలీసుస్టేషన్ సీఐ మురళీధర్‌రెడ్డి తెలిపారు. పిక్కిలిశ్రీకాంత్, ముత్తు, తలారి వెంకటేష్‌లు ముఠాగా ఏర్పడి క్రికెట్‌కు పాల్పడుతున్నారన్నారు. దీంతో తమకు వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 2లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# శాంతి భద్రతలపై నిఘా ఉంచాలి

మహిళా పోలీసులకు ఎస్ఐ సూచనలు



**పాములపాడు, మేజర్ న్యూస్ :** శాంతి భద్రతలపై నిఘాఉంచాలనిఎస్సై అశోక్ సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గోపికృష్ణ ఆధ్వర్యంలో సచివాలయ మహిళ పోలీసులకు మంగళవారంసమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో శాంతి భద్రతలపై నిఘా ఉంచి, వాటిని ఉల్లంఘించే వారిపై చర్యలు చేపట్టేందుకు తమకు సమాచారం అందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జరిగే ప్రతి అంశాన్ని రికార్డుల రూపంలో ఉంచాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు దిశా యాప్ పై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు సెల్ఫోన్‌లో దిశ యాప్‌ను ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జరిగే చిన్నపాటి ఘర్షణలను తగాదాలను వీలైనంతవరకు అక్కడకక్కడే పరిష్కరించాలని, వారు వినకపోతే గ్రామాలకు కేటాయించిన పోలీసులకు సమాచారాన్ని అందించాలన్నారు. గ్రామాల పరిధిలో ఎవరైనా నాటుసారాను తయారుచేసినా, విక్రయించినా, తరలించినా వారిని గుర్తించి సమాచారం అందించాలని చెప్పారు. పేకాట, కోడిపందాలు, జూదం వంటి కార్యకలాపాలు జరిగితే తమ దృష్టికి తేవాలని సూచించారు. బాల్య వివాహాలు దొంగతనాలు తమ దృష్టికి తీసుకురావాలని కోరారుఈ కార్యక్రమంలో ఈవోఆర్డి శ్రీనివాసులు నాయుడు, సచివాలయం మహిళా పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కారు,ఆటో ఢీ-ఒకరు మృతి

- ముగ్గురికి తీవ్ర గాయాలు





మృతి చెందిన వ్యక్తి , కారును ఢీకొన్న ఆటో

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** ఆస్పరి మండలం హాలిగేరగ్రామ సమీపంలో కారు ఆటో ఢీకొనడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలో ముగ్గురికి గాయాలైన వారిని ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంగళవారం ఆస్పరికి చెందిన లింగప్ప, నాగరాజు తమ పొలంలో పండిన వేరుశెనగలను ఆదోని మార్కెట్‌యార్డులో విక్రయించి తిరిగి తన సొంత గ్రామమైన ఆస్పరికి ఆదోని నుండి ఏపి39 టిఎక్స్ 8818 నెంబరు ఆటోలో ఆస్పరికి వెళ్తుండగా, హాలిగేర సమీపంలో ఆదోని వైపు వస్తున్న ఏపి 21 టిడబ్ల్యూ 8889 నెంబరు గల కారు ఆటోను ఢీకొనడంతో ఆటోలోప్రయాణీస్తున్న ఆస్పరికి చెందిన బాట లింగప్ప(53) అక్కడికక్కడే మృతి చెందాడు. నాగరాజు, వీరేష్, రాజులకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స కోసం ఆదోని ఆసుపత్రి కి తరలించినట్లు ఆస్పరి ఎస్.ఐ వరప్రసాద్ తెలిపారు. మృతునికి భార్య సుజాత, ముగ్గురు ఆడపిల్లలు, కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలియజేశారు.

# 9న ఆళ్లగడ్డ మండల సమావేశం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 9న ఉదయం 11 గంటలకు ఆళ్లగడ్డ మండల పరిషత్ అధ్యక్షులు గజ్జెల రాఘవేంద్రారెడ్డి అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ సమావేశ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మహబుబ్ ఖాన్ మంగళవారం తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలతో సమావేశానికి హాజరు కావాలన్నారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు సమావేశంనకు హాజరు కావాలని ఎంపీడీఓ కోరుతున్నారు.

సూర్య

బుధవారం 08 | నవంబరు 2023

# వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

**డోన్ నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి**
**ఇంటి పట్టాలు ఇచ్చి తీరుతాం..**
**బుగ్గనకు ఓటమి భయం పట్టుకుంది..**
**అందుకే విష ప్రచారం**
**పట్టాల పంపిణీకి బుగ్గనను కూడా ఆహ్వానిస్తాం**
**మంత్రి బుగ్గన ఆరోపణల పై ధర్మారం సుబ్బారెడ్డి కౌంటర్**



కార్యక్రమంలో మాట్లాడుతున్న ధర్మారం మన్నె సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని డోన్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు అధ్యక్షతన తెలుగు యువత పట్టణ ప్రధాన కార్యదర్శి కేబుల్‌కిరణ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక టీచర్స్‌కాలనీలో బాబుషూరిటీ..భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని టిడిపి శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మారం మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ టిడిపి ప్రకటించిన మినీ మేనిఫెస్టో ద్వారా రాష్ట్రంలోని ప్రతి మహిళకు లబ్ది చేకూరి మహిళలందరూ మహాశక్తిగా ఎదుగుతారన్నారు. మేనిఫెస్టో కరపత్రాలను టిడిపి శ్రేణులు మహిళలకు అందజేసి పథకాలను వివరించారు. అదేవిధంగా తాము మాట ఇచ్చిన ప్రకారం నియోజకవర్గంలోని డోన్, ప్యాపిలి, బేతంచెర్ల పట్టణాలలో పేదలకు ఇంటి పట్టాలు ఎటువంటి పరిస్థితుల్లో ఇచ్చి తీరుతామని, దీనిపై ఎవ్వరికి ఎటువంటి సందేహాలు అవసరం లేదన్నారు. తమ హామితో మంత్రి బుగ్గనకు ఓటమి భయం పట్టుకుందని, అందుకే ప్రతిచోట పేదల పట్టాల విషయం పై విషప్రచారం మొదలుపెట్టారని దుయ్యబట్టారు. పేదలకు పట్టాలు ఇచ్చేందుకు తాము ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో అన్నిటికి సిద్దపడి ఉన్నామని, ఎవ్వరికీ లేని సందేహాలు మంత్రి బుగ్గనకు మాత్రమే ఎందుకని ప్రశ్నించారు. తాము పట్టాలు పంపిణీ చేసేటప్పుటికి మంత్రి బుగ్గన ప్రతిపక్షంలో ఉంటారని ఆయనను కూడా పట్టాల పంపిణీకి ఆహ్వానించి బుగ్గన ఎదుటే పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంధం శ్రీనివాసులు, మురళీకృష్ణగౌడ్, డిష్ రఫి, రాంపల్లి దశరథరామిరెడ్డి, నియోజకవర్గ టిడిపి యువనాయకులు ధర్మారం మన్నె గౌతమ్‌రెడ్డి, కన్నపకుంట గోవిందరెడ్డి, న్యాయవాది కృష్ణప్రసాద్, పీరా, ఉడుములపాడు నాగేంద్ర, టివి.ప్రవీణ్‌రెడ్డి, బోయ వీరాంజి, కేబుల్ మురళీ, సతీష్‌నాయుడు, రాజుగౌడ్, క్యాంటీన్ షేక్షా, ఫిలిప్, శాషా, చిన్న, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీల్లో సత్తా చాటిన కేశవరెడ్డి విద్యార్థిని



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** నగరంలోని 2వ ఏపీఎస్పీ బెటాలియన్ పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో అన్ని ప్రభుత్వర, ప్రైవేటు పాఠశాలలు పాల్గొన్నాయి. అందులో వెంకటరమణ కాలనీలోని కేశవరెడ్డి పాఠశాలలో 8వతరగతి చదువుతున్న విద్యార్థిని షేక్‌జువేరియా నాజ్ తన ప్రతిభను చాటి ప్రథమస్థానంలో నిలిచిచారు. 2వ ఏపీఎస్పీ బెటాలియన్ ప్రథమ బహుమతితోపాటు రూ.వెయ్యిలు క్యాష్ ప్రైజ్ అందించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్.కేశవరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో పాఠ్యాంశాలలో ఉన్న పాఠాలతోపాటు వివిధ సామాజిక అసమానతలు, రుగ్మతలు, సాహిత్యపు విలువలు తెలిపే విధంగా విద్యార్థులకు విపులంగా బోధిస్తున్నామన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో కేశవరెడ్డి పాఠశాలలు ఎల్లప్పుడూ ముందుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.

# విజ్ఞప్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**– రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి ముఖేష్‌కుమార్‌మీనా**



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జేసీ నారపురెడ్డి మౌర్య

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్‌కుమార్ మీనా ముసాయిదా ఓటర్ల లిస్టు ప్రకటించిన తర్వాత వచ్చిన విజ్ఞప్తులు, శనివారం, ఆదివారాల్లో జరిగిన ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంపై మంగళవారం అన్ని జిల్లాల జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని విజయవాడ నుంచి నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ జీరో, జంక్ క్యారెక్టర్స్‌గా 77ఉన్నాయని, ఫారం–8 ద్వారా 64తీసుకోవడం జరిగిందన్నారు. పది మంది కంపేట ఎక్కువ ఓటర్ల గల ఇళ్లను 3,723గుర్తించా మన్నారు. వీరిలో 29,071మంది నిజమైన ఓటర్లుగా గుర్తించడం జరిగిందన్నారు. 17,404 మంది ఓటర్లు వేరే ప్రాంతాల్లో ఉన్నారన్నారు. నిర్ణీత ఫారం ద్వారా ప్రస్తుతానికి 4,225మంది ఓటర్లను సరిచేశామని, ఇంకా 13,044మందివి సరి చేయాల్సి ఉందన్నారు. డిసెంబర్ 7వతేదీ లోపు మిగిలినవి కూడా సరి చేస్తామన్నారు. ఈ సమావేశంలో కర్నూలు ఆర్డీవో హరిప్రసాద్, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ మురళి పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలో ఇళ్ళ నిర్మాణాలు చేపట్టాలి..

**కాలనీలో రోడ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలి**
**గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు పునాదులకే పరిమితం**
**జగనన్న కాలనీలను పరిశీలించిన టిడిపి నాయకులు**
**ఇళ్ల నిర్మాణాల నిర్లక్ష్యం పై తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా**



జగనన్నకాలనీలలో ఇళ్ల నిర్మాణం పనులు పరిశీలించిన టిడిపి నాయకులు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు ఇస్తున్న జగనన్న ఇళ్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర టిడిపి రైతు విభాగం అధికార ప్రతినిధి. నరవరమాకాంత్‌రెడ్డి. టిడిపి మండల కన్వీనర్‌బసలదొడ్డి ఈరన్నలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలోజగనన్న కాలనీతో పాటు గ్రామ సచివాలయ కార్యాలయాన్ని, రైతు భరోసా కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు ఇస్తున్న జగనన్న ఇల్లు నిర్మాణాల్లో నాసిరికం ఇళ్లను నిర్మిస్తున్నాడని అలాగే జగనన్న కాలనీలలో రోడ్లు, త్రాగునీరు, విద్యుత్తు వంటి సౌకర్యాలు లేక పోవడం విచారకరమని వారు ఆరోపించారు. అలాగే పెద్దకడబూరు మండలంలో పలు గ్రామాలలో జగనన్న ఇల్లు నిర్మాణాలు అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వలనే ఇల్లు నిర్మాణాలు నత్త నడకన కొనసాగుతున్నాయని వారు విమర్శించారు. అదే విధంగా ఎస్సీ కాలనీలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం. గ్రామ సచివాలయకార్యాలయం భవనం రెండున్నర ఏళ్ళవుతున్నా నేటికీ పూర్తి కాలేదని ఈ భవనం పునాదులుకే పరిమితమైందని వారు ఆరోపించారు. అలాగే ఎస్సీ కాలనీలలో 3.4.వార్డులలో త్రాగునీటి సౌకర్యం లేక ఆ కాలనీవాసులు అనేక ఇబ్బందులకు గురవుతున్న అధికారులు ఏమాత్రము పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం. బైకు ర్యాలీ తో అక్కడ నుండి స్థానిక తాహశీల్దారు కార్యాలయం వరకు చేరుకొని అక్కడ వారు కార్యకర్తలతో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా నరవ రమాకాంతరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హయాంలో రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా సక్రమంగా చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని. కనీసం రైతులకు పగలు 9 గంటలు వరకు విద్యుత్తును సరఫరా చేయాలన్నారు. అదేవిధంగా తుంగభద్ర దిగు కాలు కింద ఉన్న ఆయకట్టు భూములకు జనవరినెలాఖరి వరకు సాగునీరు ఇవ్వాలని. వారు డిమాండ్ చేశారు. పెద్దకడబూరు మండలాన్ని కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించినప్పటికీ వెంటనే కరువు సహాయక చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల తహసిల్దార్ వీరేంద్ర గౌడుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో. మండల టిడిపి నాయకులు వీరేష్ గౌడు. ఎంజి నరసన్న. దశరథ రాముడు. బొగ్గుల నరసన్న. సుధాకర్. సందీప్. ప్రతాపరెడ్డి. అయ్యప్ప. తలారిఅంజి. వివిధ గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్ర భవనం నిర్మాణం పరిశీలన

# తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మద్యం రవాణా పై నిఘా ఉంచండి

**కర్నూలు జిల్లాకు రాకుండా చర్యలు తీసుకోవాలి**

**– జిల్లా రెవెన్యూ అధికారి మధుసూధన్‌రావు**



మాట్లాడుతున్న డీఆర్‌ఓ మధుసూధన్‌రావు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మద్యం కర్నూలు జిల్లాకు రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూధన్‌రావు అబ్కారీ శాఖ, సెబ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి మధుసూధన్‌రావు జిల్లా అబ్కారీశాఖ, సెబ్ అధికారులతో ఇతర రాష్ట్రాల నుంచి మద్యం అమ్మకాలు, నివారణ చర్యలపై చర్చించారు. అబ్కారీ శాఖ అధికారులు మాట్లాడుతూ తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి బార్డర్‌దాటి కర్నూలు జిల్లాలో దొంగతనంగా తెచ్చి అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. దాదాపు పదేళ్ల నుంచి అబ్కారీ శాఖలో కొత్తగా ఉద్యోగాలు భర్తీ చేయలదన్నారు. సిబ్బంది కొరత వల్ల సరైన చర్యలు తీసుకలేకపోతున్నామని ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు తెలిపారు. సమావేశంలో చర్చించిన విషయాలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే మద్యాన్ని అరికట్టే దిశగా కార్యచరణ రూపొందించుకుందామని డీఆర్‌ఓ తెలిపారు. ఈ సమావేశంలో అబ్కారీ శాఖ, సెబ్ అధికారులు పాల్గొన్నారు.

## ఏ సర్టిఫికేట్ అయినా

# ఇక్కడ లభించును..!

- **విధులలో లేని అధికారిణీ పేరుతో ఫోర్జరీ సంతకం**
- **గ్రామంలో లేని ఇతర కులాల పేర్ల పై సర్టిఫికేట్లు మంజూరు..**
- **మండల కేంద్రంగా మరెన్నో నకిలీ సర్టిఫికేట్ల తయారీ..?**
- **నకిలీ సర్టిఫికేట్లను చూసి విస్తుపోతున్న మండల ప్రజలు**

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** ప్రభుత్వానికి సంబంధించిన ఏ సర్టిఫికేట్ అయినా సరే ఇక్కడ యద్దేచ్ఛగా లభించును అనే స్థాయికి వెల్దుర్తి మండలం ఉంది. ప్రజలకు కావాల్సిన బర్త్, డెత్, ఫ్యామిలి మెంబర్స్ సర్టిఫికేట్, రేషన్‌కార్డులు, ఓటర్ కార్డులు ఇలా ఒక్కటేమిటీ ప్రభుత్వ పథకాలు అడ్డదారిలో పొందేందుకు కావాల్సిన సర్టిఫికేట్లకు వెల్దుర్తి మండలం రాచమార్గంగా మారింది. పక్క మండలానికి సైతం వెల్దుర్తి మండలంలో విధులు నిర్వహించే అధికారుల ఫోర్జరీ సంతకంతో అవసరానికి ఆయా సర్టిఫికేట్లను పొందేందుకు ఎంతో దగ్గరి మార్గంగా వెల్దుర్తి మండలం పేరుగడించింది. 2014 సంవత్సరంలో సర్టిఫికేట్లు మంజూరు చేసినట్లు సంతకం ఉన్న అధికారి కూడా ఆ సంవత్సరంలో అక్కడ విధులలో లేకపోయినప్పటికీ సర్టిఫికేట్లలో మాత్రం ఫోర్జరీ సంతకంతో మంజూరు చేసిన వైనం మంగళవారం వెల్దుర్తి మండలంలోని ఎల్.కొట్టాల గ్రామంలో వెలుగులోకి వచ్చింది.

ఇక అస్సలు విషయానికి వస్తే వెల్దుర్తి మండలంలోని లక్ష్మినగరం గ్రామ పంచాయితీ మజరా గ్రామమైన ఎల్.కొట్టాల గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి ఎంపి.దేవమ్మ సంతకాన్ని ఫోర్జరీ చేసి మరీ సర్టిఫికేట్లు మంజూరు కావడం దుమారం రేపుతుంది. అయితే ఆ సర్టిఫికేట్లలో 2014 సంవత్సరంలో పంచాయితీ కార్యదర్శి ఎంపి.దేవమ్మ లక్ష్మిపురం గ్రామ పంచాయితీలో విధులు నిర్వహించలేదు. కాని ఆ సంవత్సరంలో ఆమె విధులలో ఉన్నట్లు, ఆమె ద్వారానే సర్టిఫికేట్లు మంజూరు అయినట్లు, ఆమె సంతకాన్ని కొందరు ఫోర్జరీ చేసి అడ్డదారిలో సర్టిఫికేట్లను ప్రజలకు అంటగట్టేశారు. ఇదే విషయాన్ని ఎంపి.దేవమ్మకు ఫోన్ ద్వారా మేజర్‌న్యూస్ పాత్రికేయులు సమాచారం ఇవ్వగా, అస్సలు ఆ సంవత్సరంలో నేను విధులలో లేనని, సంతకం కూడా నాది కాదని, అందులో పక్క మండలానికి సంబందించిన సీల్ కూడా ఉందని, తనకు ఈ సర్టిఫికేట్లకు ఎటువంటి సంబందంలేదని, నా సంతకాన్ని ఫోర్టరీ చేసి అగంతకులు సర్టిఫికేట్లను మంజూరు చేశారని, వారు ఎవ్వరైనా వదిలే ప్రసక్తేలేదన్నారు. అస్సలు ఎల్.కొట్టాల గ్రామంలో హోలీయ దాసరి కులస్తులు లేకున్నప్పటికీ వారిపై కూడా కుల సర్టిఫికేట్ మంజూరు కావడం మరో విశేషం. అదే గ్రామంలో ఈడిగ, ముస్లిం కులస్తులు కూడా లేరని, కాని అదే గ్రామం నుండి బర్త్ సర్టిఫికేట్లు బయటకు రావడంపై ప్రజలు విస్తుపోతున్నారు.

వెల్దుర్తి మండలంలో నకిలీ సర్టిఫికేట్లు తయారు చేస్తున్నారా, మండలం ఇంతటి అభివృద్ధి చెందిందా అంటూ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. అస్సలు వెల్దుర్తి మండలంలో నకిలీ సర్టిఫికేట్లు మంజూరు చేస్తే ఎవ్వరు గుర్తుపడుతారులే అనే ధీమాతోనే కొందరు అగంతకులు ఇలా ప్రజలకు నకిలీ సర్టిఫికేట్లను, అధికారుల ఫోర్టరీ సంతకాలతో అక్రమార్జనకు పాల్పడుతున్నారంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. కావున మండల, జిల్లా స్థాయి అధికారులు ఒకసారి వెల్దుర్తి మండలంలో మంజూరౌతున్న నకిలీ సర్టిఫికేట్లపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని నివారించి, నకిలీ సర్టిఫికేట్ల మంజూరు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



ఫోర్జరీ సంతకంతో, నకిలీ సీల్‌తో నకిలీ బర్త్ సర్టిఫికేట్లు

## తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న దివ్యాంగులు, యువకులు


టీజీ .భరత్ సమక్షంలో పార్టీలో చేరుతున్న దృశ్యం

**కర్నూలు, మేజర్ న్యూస్ :** కర్నూలు నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువకులు తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ సమక్షంలో వీరు టిడిపిలోచేరారు. వీరితో పాటు దివ్యాంగుల చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు మధు వైసీపీ నుండి టిడిపిలో చేరారు. ఈయనతో పాటు సభ్యులు కూడా టిడిపిలో చేరారు. టి.జి భరత్ వీరందరికీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీతోనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే వికలాంగులకు పింఛన్ పెంచేందుకు కృషి చేస్తానని చెప్పారు. వికలాంగుల సమస్యలను పార్టీ అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళతానని టి.జి భరత్ చెప్పారు. కర్నూల్లో తాను ఎమ్మెల్యే అయితే స్థానికంగా పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, సికిందర్, వికలాంగుల చైతన్య వేదిక సభ్యులు ఎల్లప్ప, మహేష్, అంజి, మహిళా నాయకురాలు సంజీవలక్ష్మి, పాల్గొన్నారు.

## వైభవంగా పత్తికొండ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు




**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ పుట్టినరోజు వేడుకలను మండల పరిధిలోని చుంచు ఎర్రగుడి గ్రామంలో మంగళవారం వైసిపి నాయకులు, కార్యకర్తలు వైభవంగా నిర్వహిఒచారు. మండల యూత్ కన్వీనర్ ఆ గ్రామ నాయకులు ఆర్.లక్ష్మీకాంతరెడ్డి ఆధ్వర్యంలో పత్తికొండ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించి ఆమెకు శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్టేట్ డైరెక్టర్ సుకన్య, వెంకటేశ్వరరెడ్డి,బాల వెంకటరాముడు, జి.మద్దయ్య, ఎస్.బలరాముడు,జె.నాగయ్య ఇంకా పలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ జన్మదిన వేడుకలు


బాలింతకు బ్రెడ్డు అందిస్తున్న నారాయణరెడ్డియూత్ సభ్యులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ జన్మదిన వేడుకల ను పురస్కరించుకొని మంగళవారం చెరుకులపాడు నారాయణరెడ్డి యూత్ ఆధ్వర్యంలో పట్టణం లోని సిహెచ్‌సి ఆసుపత్రిలోని గర్భిణీలు, బాలింతలు, రోగులకు డాక్టర్ ఎం.బాలచంద్రారెడ్డి చేతుల మీదుగా పండ్లు, పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గొల్ల రామకృష్ణ, వైన్‌షాపు మధు, చెర్లకొత్తూరు శ్రావణ్‌కుమార్, మాజీ సర్పంచ్ శివమాదవులు, మాజీ ఎంపిటిసి లక్ష్మన్న, యువకులు సొసైటీ సిఈఓ రామకృష్ణుడు, సిహెచ్‌సి ఆసుపత్రి సిబ్బంది, డాక్టర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్ పోటీలకు రిడ్జ్ పాఠశాల విద్యార్థి ఎంపిక


విద్యార్థి జీవన్‌ను అభినందిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** నగరంలోని రిడ్జ్ పాఠశాల విద్యార్థి జీవన్ రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. గత నెలలో జరిగిన ఎస్‌జీఐ సెలెక్షన్‌లో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచారు. అన్నమయ్య జిల్లాలో జరిగే బాస్కెట్ పోటీల్లో జీవన్ పాల్గొనన్నున్నారు. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో విద్యార్థి జీవన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల రెస్పాండెడ్ గపినాథ్, బాస్కెట్‌బాల్ కోచ్ సాబీర్ పాల్గొన్నారు.

## ప్రజల నెత్తిన వైసిపి ప్రభుత్వం గుదిబండలా మారింది

**టిడిపి నాయకులు ధర్మారం మన్నె పెద్దనాగిరెడ్డి**


కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** రాష్ట్ర ప్రజల నెత్తిన వైసిపి ప్రభుత్వం గుదిబండలా మారిందని టిడిపి నాయకులు ధర్మారం మన్నె పెద్దనాగిరెడ్డి అన్నారు. పట్టణంలోని పెట్రోల్‌బంక్ ప్రాంతంలో మంగళవారం బాబు షూరిటీ... భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్షులు భూశెట్టి చిన్నసుంకయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గొల్ల రామ్మోహన్‌యాదవ్, మెట్టుపల్లి సుదర్శన్, ఆర్.మల్లికార్జున, గండికోట పెద్దరామాంజినేయులు, సుధాకర్‌గుప్తా, ప్రిన్సిపాల్ మధుకుమార్, ఖాజాపీరా, బసిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మౌలాలీరెడ్డి, షరాఫ్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కానరావడం లేదా..?

**ప్రజల సహకారంతోనే అభివృద్ధి ..**
**రాబోవు రోజులలో మరింత అభివృద్ధికి సహకరించండి**
**సమాజంలో అధికంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనేది**
**బలిజ సంఘీయులే..**
**వేగంగా జరుగుతున్న గుండాల చెన్నకేశవస్వామి ఆలయ పనులు**
**ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి**

**డోన్, మేజర్‌న్యూస్ః** నేడ రాష్ట్రం మన డోన్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి వైపు చూస్తుందంటే మీరు వేసిన ఒక్క ఓటుకే ఇంత బలం చేకూరిందని, కాని ప్రతిపక్షానికి మాత్రం డోన్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కానరాకపోవడం మరీ విడ్డూరమని, మోసపూరిత హామీలను ప్రజలను మభ్యపెట్టేందుకు సిద్ధమయ్యారని, కేవలం వారు గద్దెనెక్కి, మోసం చేయడానికే వారిలో ఉన్న కళలను ప్రదర్శిస్తున్నారని, ప్రజలకు కళ్ళబొల్లి మాటలు చెప్పడం వారికి కొత్తేమికాదన్నారు. నేడు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి ప్రజల సహకారంతోనే సాధ్యపడిందని ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా మంగళవారం బలిజ సంఘీయులకు కేటాయించిన భవన నిర్మాణానికి మంత్రి బుగ్గన, బలిజ సంఘీయుల ఆధ్వర్యంలో రూ.3కోట్ల నిధులతో నిర్మించబోయే కాపు భవన్‌కు భూమిపూజ చేశారు. అంతకుముందు పట్టణ సమీపంలోని శ్రీకృష్ణదేవ రాయల సర్కిల్ నందు శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి మంత్రి బుగ్గన పూలమాల వేశారు. అనంతరం బలిజ సంఘం నాయకులు పటేల్, కురుకుందు హరిల అధ్యక్షతన జరిగిన బలిజ సంఘీయుల ఆత్మీయ సమావేశంలో మంత్రి బుగ్గన మాట్లాడుతూ తనను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన డోన్ ప్రజల సహకారంతోనే డోన్‌లో జరుగుతున్న అభివృద్ధి సాధ్యపడిందన్నారు. సమాజంలో అత్యధికంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనేది కాపు సంఘీయులేనని,వారు సమాజం పట్ల నిర్దిష్ట


కాపు భవన్ భూమి పూజలో పాల్గొన్న మంత్రి, బలిజ సంఘీయులు

అవగాహన కలిగి ఉంటారన్నారు. కాపుల సంక్షేమానికి వైసిపి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, కాపునేస్తం పేరుతో నిరుపేద కాపు మహిళలకు అండగానిలుస్తుందన్నారు. అనంతరం మండల పరిధిలోని శ్రీగుండాల చెన్నకేశవస్వామిఆలయంలోరూ.10కోట్ల నిధులతో చేపడుతున్న ఆలయ అభివృద్ధి పనులు, నూతనంగా నిర్మిస్తున్న టిడిపి కళ్యాణమండపం పనులను ఆయన పరిశీలించారు. త్వరితిగతిన పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు, ఇంజనీర్లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పోరేషన్ చైర్మన్ ఎం.శ్రీరాములు, ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, 13వ వార్డు కౌన్సిలర్ టిఈ.దినేష్‌గౌడ్, బలిజ సంఘం నాయకులు ఐపి ప్రసాద్, ఐపి శేఖర్, ఉరుకుందు శేఖర్, జగన్‌మోహన్, ఆలా శివనాగిరెడ్డి, నేరేడుచెర్ల వెంకటేశ్వర్లు, ఆలా సాయి, చిన్నకొలుములపల్లె శివశంకర్‌రెడ్డి, లెక్చరర్ చంద్ర, కొండపేట సతీష్, డోన్ మండల వైకాపా సోషల్ మీడియా కన్వీనర్ వై.భాస్కర్‌రెడ్డి, కోకన్వీనర్ తోపిరెడ్డి కృష్ణారెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు అండగా ప్రభుత్వం- జిల్లా కలెక్టర్ జి.సృజన

**– వైఎస్సార్ రైతు భరోసా రెండో విడత జమ**
**– జిల్లాలో 2.96లక్షలమంది రైతన్నలకు రూ.122.58కోట్లు జమ**


రైతులకు మెగా చెక్కు అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ పథకం ద్వారా జిల్లాలోని 2,96,730మంది రైతులకు రూ.122.58 కోట్లు లబ్ధి చేకూరిందని జిల్లా కలెక్టర్ జి.సృజన తెలిపారు. మంగళవారం సత్యసాయి జిల్లా పుట్టపర్తి నుంచి వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ పథకం 5వ ఏడాది రెండవ ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రైతుల ఖాతాల్లో జమ చేశారు. కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జి.సృజన, పాణ్యం, కోడుమూరు ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, సుధాకర్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విజయమనోహరి, డీసీఎంఎస్ చైర్మన్ శిరోమణిమద్దయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్‌చంద్రబోస్, రైతులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ రైతులు ఎప్పుడు ఆర్థికంగా ఇబ్బంది ఇపడకూడదనే మంచి ఉద్దేశ్యంతో రైతులకు ఆర్థికంగా చేయూత ఇవ్వడమే కాకుండా అవసరమైన నాణ్యమైన విత్తనాలు, అవసరమైన మందులు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం లబ్ధి పొందిన రైతులకు మెగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి వరలక్ష్మి, ఏపీఎంఐపీ పీడీ ఉమాదేవి, హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు, పశు సంవర్ధక శాఖ అధికారి రామచంద్రయ్య, ఎల్‌డీఎం రామచంద్రరావు పాల్గొన్నారు.

## వైయస్సార్ రైతు భరోసా కింద నగదు జమ

**– అర్హులైన రైతులకు రూ.96.68కోట్ల జమ**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**

దేశంలో ఎక్కడా లేని విధంగా కౌలు రైతులు, దేవాదాయ భూములు సాగు చేసుకొనే రైతులకు వరుసగా 5వ ఏడాది రెండో విడతగా జిల్లాలో వైయస్సార్ రైతు భరోసా కింద అర్హులైన 2,33,969 మందికి రూ.96.68కోట్లు జమ చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ తెలిపారు. మంగళవారం శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి బహిరంగ సభ నుంచి రెండో విడత డాక్టర్ వైయస్సార్ రైతు భరోసా పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన 53.53లక్షల మంది రైతన్నలకు రూ.2,204.77కోట్ల రైతు భరోసా పీఎం కిసాన్ ఆర్థిక సహాయాన్ని పంపిణీని బటన్ నొక్కి నేరుగా జమ చేసే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానిసామూన్, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు వంగాల భరత్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ మైనారిటీ సలహాదారుడు హబీబుల్లా. చైర్‌పర్సన్ మాబున్నీసా, మండల అధ్యక్షులు ప్రభాకర్, శశికళ, మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రావు, తదితరులు వీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ వరుసగా ఐదో ఏడాది రెండో విడతగా జిల్లాలో రైతు భరోసా కింద అర్హులైన 2,33,969 మంది రైతులకు రూ.96.68కోట్లు జమ చేశామన్నారు. దీంతో పాటు ఈ క్రాప్ బుకింగ్, పంటల బీమా ప్రీమియం, వైయస్సార్ యంత్ర సేవ పథకం కింద పరికరాలు, నాణ్యమైన విత్తన సరఫరా, సీడ్ విలేజ్ ప్రోగ్రాం తదితర కార్యక్రమాల లబ్ధిని కూడా రైతులకు అందిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఆళ్ళగడ్డ నియోజకవర్గానికి 48,990మంది రైతులకు రూ.20.36కోట్లు, బనగానపల్లెకు 44,488మందికి రూ.18.29కోట్లు, డోన్‌కు 37,375మందికి రూ.15.38కోట్లు, నందికొట్కూరుకు 42,302మందికి రూ.17.49కోట్లు, నందాల్యలకు 16,112మందికి రూ.6.66కోట్లు, పాణ్యంకు 15,649మందికి రూ.6.45కోట్లు, శ్రీశైలంకు 29,053మందికి రూ.12.01కోట్లు వెరసి మొత్తం 2,33,969మంది రైతులకు జమ చేసినట్లు తెలిపారు. పాపిరెడ్డి, వంగాల భరత్‌కుమార్‌రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క రైతుకు రూ.4వేలు చొప్పున రైతు భరోసా పీఎం కిసాన్ ఆర్థిక సహాయాన్ని అందిస్తోందన్నారు. రైతులకు మూడు విడతల్లో రూ.13,500లు ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. మన రాష్ట్రంలో కౌలు రైతులకు కూడా పెద్ద ఎత్తున రైతు భరోసా ఆర్థిక లబ్ధిని సీఎం చేకూరుస్తున్నారన్నారు. అనంతరం రైతులకు రైతుభరోసా, పంట నష్టపోయిన రైతన్నలకు ఇన్‌పుట్ సబ్సిడీ చెక్కులను అందజేశారు.


సీఎం జగన్ ప్రసంగాన్ని వీక్షిస్తున్న కలెక్టర్ మనజీర్ జిలాని, తదితరులు

సూర్య

బుధవారం | 08 నవంబర్ 2023

(మొదటిపేజీ తరువాయి)

హాస్యస్పదంగా ఉంది. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో కర్నూలు, పాణ్యం, కోడుమూరు నియోజకవర్గాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జి.సృజన, జేసీ నారపురెడ్డి మౌర్య, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హపీజ్‌ఖాన్, కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్, వైకాపా జిల్లా అధ్యక్షుడు, నగర మేయర్ బి.వై.రామయ్య, కమిషనర్ భార్గవతేజ, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, అడిషనల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేకంగా నియోజకవర్గాల్లో జరుగుతున్న శాశ్విత అభివృద్ధి పనులను వివిధ శాఖల అధికారులు ఇచ్చిన నివేదికల ఆధారంగా ఎంతమేరకు చేశారు, ఎప్పటిలోగా పూర్తి చేశారని అడగడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పుష్కరాల సందర్భంగా మురికినీరు పోవడానికి ప్రత్యేకంగా పైప్‌లైన్లు వేసి వాటిని మళ్లించేవారని మురుగు నీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పి వాటినే శాశ్విత అభివృద్ధి చెప్పడం శోచనీయం. దశాబ్దాల కాలం నుంచి నగర పాలక సంస్థకు సరైన భవనం లేక అధికారులు ఇబ్బందులు పడుతున్నారని, రూ.30కోట్లతో నూతన భవనాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే పుష్కరాల సందర్భంగా రోడ్లు, డ్రైనేజీ సమస్యను కొంతమేర తీర్చడం జరిగిందని చెప్పుకొచ్చారు. ముఖ్యంగా నగర జనాభా 6లక్షలు దాటిందని, 1.20కెపాసిటీ ఉన్న సుంకేసుల జలాశయం నీరే నగరానికి దిక్కు, అయితే ప్రస్తుత జనాభాకు 1.80టీఎంసీల నీరు అవసరమైతే 1.20టీఎంసీల నీటిలో కర్నూలు నగరానికి తాగునీటితోపాటు కేసీ కెనాల్‌కు నీటిని విడుదల చేయాల్సి ఉంది. కేసీకెనాల్‌కు నీటిని విడుదల చేసే సమయంలో మధ్యలో కొంతమంది రైతులు పంపుసెట్లు వేసి నీటిని తోడేస్తూ చౌర్యానికి పాల్పడుతున్నారు. నీటి చౌర్యాన్ని అరికట్టేందుకు సుంకేసుల నుంచి సమ్మర్ స్టోరేజీ ట్యాంకు వరకు రూ.87కోట్లతో పైప్‌లైన్ వేస్తున్నారు. వాటితోనే నగరానికి శాశ్వితంగా నీటి సమస్య పరిష్కారం అవుతుందని మంత్రి చెప్పడం విడ్డూరంగా ఉంది.

## మురుగునీటి శుద్ధి కేంద్రాలు

# శాశ్వీత అభివృద్ధా?



హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

అంతేకాకుండా జగన్నాథగట్టులో హైకోర్టు ఏర్పాటుకు అసెంబ్లీ తీర్మానం చేయడం కూడా జరిగిందని హైకోర్టును కర్నూలులో ఏర్పాటు చేస్తామన్నారు. వచ్చే నెలలో సీఎం వైఎస్.జగన్ చేతుల మీదుగా జగన్నాథగట్టులో ఏర్పాటు చేస్తున్న నేషనల్ లా యూనివర్సిటీకి శంకు స్థాపన చేస్తున్నామన్నారు. 1972 నుంచి గ్రామీణ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చి సివిల్స్ కోసం ప్రత్యేకంగా శిక్షణ తీసుకునేందుకు ప్రయత్నాలు చేసేవారని, అప్పటి ముఖ్యమంత్రి పివి నరసింహారావు సిల్వర్ జూబ్లీ కళాశాలను ఏర్పాటు చేశారన్నారు. అయితే సివిల్ జూబ్లీ కళాశాలలో గదులు సరిపోవడం లేదని రూ.130కోట్లతో జగన్నాథగట్టు మీద ప్రత్యేకంగా సిల్వర్ జూబ్లీ కళాశాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హంద్రీ దాటడానికి సమస్యలు ఎదుర్కోవడం జరుగుతుందని, వాటికి ప్రత్యేక దారులు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. నగరంలో స్వాతంత్ర సమరయోధులు సలాంఖాన్ జ్ఞాపకార్థం ఒక స్థూపాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. పాణ్యం నియోజకవర్గంలో వక్కెర వాగు మీద ఒక బ్రిడ్జిని ఏర్పాటు చేసి ప్రజల ఇక్కట్లు తొలగిస్తున్నట్లు తెలిపారు. అలాగే పాణ్యం నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కోడుమూరు నియోజకవర్గంలో గూడూరు పట్టణంలో నూతన మున్సిపల్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నా ప్రతిపక్ష నాయకులు ఎక్కడా అభివృద్ధి జరగడం లేదని విమర్శలు చేయడం అన్యాయంగా ఉందన్నారు. నాలుగున్నర సంతవ్సరాలపాటు ప్రతి ఒక్కరూ సహకరించడం వల్లే రాష్ట్రంలో సుపరిపాలన చేయడానికి అవకాశం కలిగిందని, సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సర్వే



సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండలంలోని శకునాల గ్రామంలో మంగళవారం భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో జాయతీ కుటుంబ ఆరోగ్య సర్వే, వివిధ ఆరోగ్య సేవలు ప్రజలకు ఏ స్థాయిలో అందుతున్నాయో అంచనా కోసం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు ఆరోగ్య సర్వే బృందం ప్రజలకు ఇంటింటికి అవగాహన, ఫ్రీ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సర్వే కార్యక్రమంలో రాబర్ట్, మండల విస్తరణ అధికారి నిర్మలాదేవి, రఘుబాబు, వేణుగోపాల్, కమాల్‌సాహెబ్, ధనమ్మ, ఆనందరావు, పంచాయతీ కార్యదర్శి వినీషా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సుమిత్రదేవి, ఆరోగ్య కార్యకర్త, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ విద్య వరంలాంటిది

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఓపెన్ స్కూల్ పదవతరగతి, ఇంటర్మీడయట్ కోర్స్‌లలో దూరవిద్య వరంలాంటిది అని భాగ్యోదయ హైస్కూల్ ఛైర్మన్ కానాల నాగలక్ష్మీదేవి మంగళవారం తెలిపారు. అతితక్కువ ఫీజుతో ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈ నెల10వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు.16 నుండి 19 సంవత్సరాలు కలిగిన విద్యార్థులకు ఫీజు చెల్లించిన తర్వాత రూ. 2000 ఫీజు రీయింబర్స్మెంట్ వస్తుందని ఆమె తెలిపారు. ప్రతి రెండవ శనివారం, ప్రతి ఆదివారం స్కూల్ లో క్లాసులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు స్కూల్ వేళల్లో లేదా 93942 3 9596 కు సంప్రదించవలెనని కోరారు.

## క్లాప్ డ్రైవర్ల పెండింగ్ వేతనాలను చెల్లించాలి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలో ఇంటింటి దగ్గరకు వెళ్లి చెత్త సేకరణ చేస్తూ పరిశుభ్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న క్లబ్ డ్రైవర్లకు గత నాలుగు నెలలుగా పెండింగ్ వేతనాలను రెడ్డి ఎంటర్‌ప్రైజేస్ చెల్లించకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని సీఐటీయూ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్లాప్ పథకం చాలా ఆర్భాటంగా ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు అనేక ఇబ్బందులు డ్రైవర్లు ఎదుర్కొంటున్నారన్నారు. నెలల తరబడి జీతాలు ఇవ్వక పెండింగ్ పెడుతున్నారన్నారు. 42 ఆటోలు వస్తే కేవలం 20వాహనాలు మాత్రమే తిరుగుతున్నాయని మిగిలిన 22 వాహనాలు పంచర్లు, క్లచ్‌ప్లేట్లు, డీజిల్ వేయించకలేక మూలకు పడేశారని వీటివల్ల డ్రైవర్లు ఇంటికే పరిమితమై ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి డ్రైవర్లకు వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## ఇచ్చిన టార్గెట్లను పూర్తి చేయాలి

### – జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి



మాట్లాడుతున్న సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ఆసుపత్రిలోని పలు విభాగాల్లో ప్రతి నెలా ఇచ్చే టార్గెట్లను పూర్తయిన అనంతరం ఆరోగ్యశ్రీ సేవలను మరింత పటిష్టం అమలు చేయాలని సంబంధించిన హెచ్‌ఓడీలను జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి తెలిపారు. మంగళవారం ఆసుపత్రిలోని ధన్వంతరి హాల్‌లో ఆరోగ్యశ్రీ , హాస్పిటల్ అన్ని విభాగాల హెచ్‌ఓడీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. యూరాలజీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్ విభాగాలకు ఈ హాస్పిటల్ మంచి పర్ఫామెన్స్ చేసినందుకు అభినందనలు తెలిపారు. ఆసుపత్రిలోని సైరిక్స్ బయో మెడికల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలోని పేషెంట్స్ అవసరాలను బట్టి సిటీ ఎంఆర్‌ఐ స్కానింగ్ అడ్వైస్ చేయాలని సంబంధించిన విభాగాల హెచ్‌ఓడీలకు తెలియజేశారు. ఆసుపత్రిలోని సెక్యూరిటీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్లు పనితీరు మార్చుకోకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కేఎంసీ ప్రిన్సిపాల్ సుధాకర్, డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, హేమనళిని, హరిచరణ్, శ్రీనివాసులు, సీతారామయ్య, లక్ష్మిబాయ్, శివబాలనగాంజన్ పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగర పాలక సంస్థలోని హెల్త్, ఇంజనీరింగ్ సెక్షన్లలో పనిచేసే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలని కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ డ్వాక్రా గ్రూప్ మహిళా శానిటరీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వై.వి.రమణ డిమాండ్ చేశారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టైమ్‌స్కేల్, ఎన్ఎంఆర్‌లను రెగ్యులర్ చేసి మున్సిపల్ కార్పొరేషన్ రోజురోజుకు పెరిగి కార్మికులపై భారం పెరుగుతుందని, అందుకు తగినట్లు పారిశుధ్య కార్మికులను నియమకాన్ని చేపట్టాలన్నారు. ఆప్‌కాస్ వర్కర్లకు కూడా సర్వీసు, విద్యార్హతను బట్టి ప్రమోషన్ పాలసీని ప్రవేశ పెట్టి నూతన కార్మికులను ఎవరిని తీసుకున్నా విధి, విధానాల ప్రకారం తీసుకుంటూ రెగ్యులర్ చేయాలన్నారు. నేటి సమాజంలో ఎవరు చేయని పని మరుగుదొడ్లను శుభ్రం చేయడమని, అలాంటి మరుగు దొడ్లు శుభ్రం చేసే కార్మికులకు నెలనెల వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ, స్వాములు, ప్రభావతమ్మ, బాలరాజు, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

### వందలాది వైసీపీ కార్యకర్తల మధ్య

## పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ జన్మదిన వేడుకలు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న వైసీపీ నాయకులు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాల్లో పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ జన్మదిన వేడుకలును వైసీపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున బాణసంచా పేల్చుతూ ర్యాలీలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీదేవమ్మను గజమాలతో సన్మానించి కేక్‌కట్ చేయించారు. రాంపల్లి గ్రామానికి చెందిన కొట్టాల వెంకటరాముడు, కోటేశ్వరరెడ్డి, రాజులు ఎమ్మెల్యే చేత కేక్ కట్ చేయించి వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకల్లో వైసీపీ మండల కన్వీనర్ జిట్టా నగేష్‌యాదవ్, సచివాలయ మండల కన్వీనర్ హనుమంతు, జడ్పీటీసీ పులికొండనాయక్, వైసీపీ ఎంపీపీలు మల్లికార్జునరెడ్డి, ఎర్రనాగప్ప, సోమశేఖర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, రాతన మోహన్‌రెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, బసిరెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటరాముడు, హనుమంత్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, వడ్డె వెంకటరాముడు, రామనాయుడు, లక్ష్మణ్‌స్వామి, రంజాన్, బాబునాయక్, రామునాయక్ ఎమ్మెల్యే చేత కేక్‌లు కట్ చేయించారు.

సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను

# జిల్లా కలెక్టర్ పరిశీలన



పరిశీలిస్తున్న కలెక్టర్ జి.సృజన

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు మండలంలోని చిన్నటేకూరులో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ జి.సృజన పరిశీలించారు. సోమవారం రాత్రి కళాశాలలో చదువుతున్న దినకర్ అనే విద్యార్థికి కడుపు నొప్పి రావడంతో పాము కాటుకు గురై ఉండవచ్చున్న అనుమానంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేర్పించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కళాశాలను పరిశీలించారు. విద్యార్థి నిద్రించిన డార్మెంట్‌తోపాటు పరిసరాలను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండటాన్ని గమనించారు. అయినప్పటికి పాములు ఏమైనా తిరుగుతున్నాయేమోనని పాములు పట్టే వారిని పిలిపించి పరిశీలించాలని వైస్ ప్రిన్సిపాల్ వీరప్రతాప్‌ను ఆదేశించారు. రాత్రి సమయంలో విద్యార్థులు బయటి ప్రదేశాల్లో తిరిగారా అన్న విషయాన్ని సీసీ కెమెరాల ఫుటేజీ ద్వారా పరిశీలించాలని కాలేజ్ సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థి దినకర్‌కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను కూడా ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట కల్లూరు తహసీల్దార్ రమేష్‌బాబు, కళాశాల సిబ్బంది ఉన్నారు.

# గ్రామాల్లో అభివృద్ధి అంటేనే శిల్పా



సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** శ్రీశైల నియోజకవర్గంలోని గ్రామాల్లో అభివృద్ధి జరిగిందంటే ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి వల్ల మాత్రమే అభివృద్ధి జరిగిందని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. మంగళవారం మండలంలోని సంతజూటూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో వైస్ చైర్మెన్ కొంగిస శివశంకర్ మాట్లాడుతూ నవంబర్ 2వ తేదీన గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి గత కొంతకాలం నుంచి టీడీపీలో కొనసాగుతున్న కార్యకర్తలకే కండువాలు కప్పి వైసీపీ నుంచి టీడీపీలోకి 30 కుటుంబాలు చేరాయనడం విడ్డూరంగా ఉందన్నారు. టీడీపీ ప్రభుత్వ హాయాంలో నీరు చెట్టు కార్యక్రమం ద్వారా ప్రజలేమి బాగుపడలేదన్నారు. టీడీపీ కార్యకర్తలే బాగుపడ్డారని తెలిపారు. ఒక సంతజూటూరు గ్రామంలోనే రూ. 16 కోట్ల పనులు జరిగాయన్నారు. ఇది కాదా అభివృద్ధి అని తెలిపారు. ఎంపిపి దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పాలన అన్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన అందిస్తున్నారన్నారు. మాజీ ఎంపిపి దేసు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే శిల్పా రైతు బాంధవుడని లస్కర్ మాదిరిగానే నీటి వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారని తెలిపారు. మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జూటూరు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బుడ్డా గంప మన్ను వేయలేదనడం విడ్డూరంగా ఉందని, తమ గ్రామం సమీపంలో అద్దులాపురం గ్రామంలో ఎమ్మెల్యే శిల్పా సొంత నిధులతో పంటలకు నీరందించిన ఘనత మరిచారా అని తెలిపారు. టీడీపీ నాయకులకు గృహాలు మంజూరు చేసింది ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అనే విషయాన్ని మరువరాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ ముడిమేల పుల్లారెడ్డి, సంతజూటూరు వైసీపీ నాయకులు భూమా రఘునాథరెడ్డి, సింగిల్‌విండో చైర్మెన్ శివలింగం, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 10న బంజారాలు ఛలో తిరుపతి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలో ఉన్న ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కార్యాలయంలో చలో తిరుపతి వాల్‌పోస్టర్‌ను రాష్ట్ర నాయకులు బిలావత్‌శంకర్, విక్రమ్ సింహ, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర నాయకులు దుమావత్ స్వామి నాయక్‌లు తె లిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళ నుంచి తిరుమలలో అక్కడ హతీరాం బాబా మఠం ఉన్న విషయం అందరికీ తెలిసిందేనని అయితే నేడు హథీరాంబాబా మఠం లేకుండా చేయాలని కొంతమంది చూస్తున్నారని వాటిని అందరం ఈనెల 10,11న కలిసికట్టుగా మఠాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉన్న కలియుగ దైవం అయిన ఏడుకొండల వెంకటేశ్వరస్వామికి నిత్యం నైవేద్యం హథీరాంబాబా మఠం నుంచే వస్తుందని అలాంటి మఠాన్ని నేడు తొలగించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్క బంజారా నాయకులు పార్టీలకు అతీతంగా పాల్గొని యువకులు, విద్యార్థులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కలిసి చలో తిరుపతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సుధాకర్, చందు, బాలు, అశోక్‌నాయక్‌లు పాల్గొన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేస్తున్న దృశ్యం

# బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

## – అందజేసిన ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామానికి చెందిన చాకలి చిన్నమద్దయ్య దంపతులకు సీఎం రిలీఫ్ ఫండ్‌చెక్కు మంజూరు అయింది. ఈ మేరకు మంగళవారం పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి బాధితులకు చెక్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యం, విద్య, సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికి పథకాలు చేరుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లక్ష్మికాంతరెడ్డి, వైసీపీ నాయకులు కెవి.రమణారెడ్డి, శీనయ్య, మత్స్యకారుల సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# టౌన్ బ్యాంక్ పాలకవర్గం గడువు పొడిగింపు..!



టౌన్ బ్యాంక్ చైర్మెన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ :** 'ది ఎమ్మిగనూరు కో–ఆపరేటీవ్ టౌన్ బ్యాంక్' పాలకవ ర్గం గడువును మరో ఆరు నెలలు పొడగిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. పాలకవర్గం గడువును పొడగించడంతో బ్యాంక్ చైర్మెన్ యుకె.రాజశేఖర్‌ను బ్యాంక్ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెల్పడంతో పాటు దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బ్యాంక్ చైర్మెన్ రాజశేఖర్ మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా టౌన్ బ్యాంక్ అభివృద్ధికి ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, వైసీపీ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డిలు ఎంతగానో సహకరిస్తున్నారని, వారి సలహాలు, సూచనలను పరిగణంలోకి తీసుకొని బ్యాంక్‌ను లాభాల బాటలోకి తెచ్చామని తెలిపారు. పొడగించిన ఆరునెలల పాలనలో మరిన్ని సంస్కరణలను చేపట్టి ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రయత్నిస్తానని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ డైరెక్టర్లు వడ్డే రంగన్న, సయ్యద్ చాంద్, బ్యాంక్ కార్యదర్శి గంగాధర్, సిబ్బంది పాల్గొన్నారు.

# డీసీసీ నూతన అధ్యక్షుడిగా బాబురావు ప్రమాణస్వీకారం



బాబురావును సన్మానిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షునిగా కె.బాబురావు మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. పార్టీ కార్యాలంయలో నంద్యాల జిల్లా అధ్యక్షుడు లక్ష్మినర సింహ యాదవ్, కార్యకర్తల మధ్య ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బాబురావును సన్మానించారు. బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పనిచేస్తానన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు కరుణాకర్, దామోదరం రాధాక్రిష్ణ, జాన్‌విల్సన్, బతుకన్న. పోతుల శేఖర్, మారుతిరావు, ప్రమీల పాల్గొన్నారు.

## తెదేపాదే అధికారం ..

# జగన్‌కు జైలు పయనం

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** అక్రమాస్తుల కేసుల్లో 3004 వాయిదాలు దాటేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2024 లో అధికారంలోకి తెలుగుదేశం ప్రభుత్వ రాగానే జైలుకు పోవడం తధ్యం అని మాజీ కేంద్ర మంత్రి తెదేపా జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి జోష్యం చెప్పారు. చంద్రబాబుకు ఇచ్చిన గిఫ్ట్ రిటర్న్ తీసుకోక తప్పదని ఆయన అన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో మంగళవారం తన క్యాంపు కార్యాలలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్రమంగా చంద్రబాబును జైలుకు పంపిన జగన్‌రెడ్డి అదే సిబిఐతో చిన్నాన్నను చంపిన అవినాష్‌రెడ్డిని ఎందుకు అరెస్ట్ కాకుండా అడ్డుకుంటున్నారని మండి పడ్డారు. చంద్రబాబు అధికారంలో ఉంటే కరువు దాపురిస్తుందని అని ద్దేవ చేసే వైకాపా నేతలు ఇప్పుడేమంటారు.. కరువు విలయతాండవం చేస్తుంటే మంత్రులకు, ఎమ్మెల్యేలకు కనిపించడంలేదా.. సాగునీటి ప్రాజెక్టుల మాటేంటి.. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు ఎక్కడ అని ఆయన ప్రశ్నించారు.. జిల్లా అంతా వర్షాదారం పడి ఆదారపడి జీవనం సాగిస్తున్న రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని ఆరోపించారు. జిల్లా అంతా కరువు ఉన్న నేపధ్యంలో కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సాగునీటి కష్టాలు ఉన్నయని మరో నెల రోజుల్లోపు తాగునీరు ఎలా తీరుస్తారని ప్రశ్నిస్తూ జలశయాల్లో నీరు లేక వెళవెళ బోతున్నాయన్నారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఇసుక, మద్యం, ప్రదానంగా స్కాంలు చేశారని అలాంటి వ్యక్తి చంద్రబాబుకు స్కాంలు అంటూ కేసులు వేయించడం ప్రజలు గమనిస్తున్నారని 2024 ఎన్నికల్లో తెదేపా గెలుపు కాయమంటూనే బాబు రిమాండ్‌కు వెళ్లడంతో ఆయనకు విజనరీ ఉన్న నాయకుడంటూ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందన్నారు. రష్య అధ్యక్షులు పుతిన్ మాదిరిగానే ఆంద్రలో జగన్మోహన్‌రెడ్డి రాజ్యం ఏలుతున్నారని ఇది ప్రజలు అర్థం చేసుకోవాలంటూ సూచించారు. 450కోట్లు రూపాయలు వెచ్చిస్తే కర్నూలు రైతాంగంకు సాగునీరు, ఉమ్మడి జిల్లాకు తాగునీరు సమస్య ఉండేది కాదని సిఎం ఎందుకు ఆలోచించలేదన్నారు. అధికారంలోకి వచ్చాక కోట్ల కుటుంబం ఆశయం అంతా ఒక్కటే కర్నూలు జిల్లాలో రైతాంగాన్ని ఆదుకోవడాని గుండ్రేవుల. వేదావతి, ఆర్‌డిఎస్ నిర్మాణాలే లక్ష్యంగా ముందుకు పోతాం అన్నారు. నిరుద్యోగులకు ఉద్గో అవకాశాలు కల్పించడమే పనిగా పెట్టుకుంటాం అన్నారు. తన తనయుడు కోట్ల రాఘవేంద్ర రెడ్డి ఎమ్మిగనూరు నుండి తెదేపా అభ్యర్థిగా అరంగ్రేటం చెయ్యనున్నరని విలే ఖర్లు అడిగిన ప్రశ్నకు ఆయన ముసి ముసి నవ్వులతో ఈ ప్రాంతం కోట్లకు కొత్తేమి కాదు గతంలో కోట్ల విజయబాస్కరరెడి రెండుసార్లు ఎమ్మిగనూరు ప్రజలు ఆశీర్వదించారని గుర్తు చేస్తునే బాబు ఆశీస్సులతో ఏదైన జరగవచ్చు అనే సాంకేతాలు అందించారు.

**బాజాపా, బిఆర్‌ఎస్ ఓటమి కోసమే ఎన్నికలకు దూరం**

తెలంగాణలో అభివృద్ధి అంతా చంద్రబాబు చేవారని చెబుతున్నారు.. అక్కడి ఎన్నికల్లో జాతీయ పార్టీగా ఎందుకు రంగంలో నిలువలేదని మేజర్‌న్యూస్ అడిగిన ప్రశ్నకు కోట్ల జయ సూర్యప్రకాష్‌రెడ్డి సమాదానం ఇస్తూ అక్కడ బాజాపా, బిఆర్‌ఎస్ ఓటమే మా అద్యక్షుడి ప్రదానలక్ష్యం అన్నారు..2019లో ఆంద్రలో కేసిఆర్ ఇచ్చిన రిటర్న్‌గిఫ్ట్ ఇవ్వబోతున్నాం అన్నారు. కానీ రేవంత్‌రెడ్డి అందుకు బిన్నంగా హైదరాబాద్ అభివృద్ధి అంతా కాంగ్రెస్ హాయాంలోది అంటున్నారు అయినా ఎందుకు కాంగ్రెస్‌కు మద్దతు అన్న ప్రశ్నకు అక్కడి రాజకీయాలు అక్కడివే.. మన రాజకీయాలు మనవే అంటూ మాట దాటేశారు. అయితే ఇక్కడ పవన్‌తో జతకలిసి అక్కడ బాజాపాకు ఎందుకు మద్దతు ఇవ్వడం లేదు అనగా బాజాపా పొత్తు విషయం ఇంకా తేలని అంశం అన్నారు. పవన్ పయనం బాజాపాతో.. బాబు పయనం కాంగ్రెస్‌తోనా అంటూ తెలంగాణాలో కూడా ప్రజలు బాబుకు బ్రహ్మరథం పట్టారన్నారు అలాంటి సమయంలో కూడా పోటి విరమణపై అన్న ప్రశ్న కోడుమూరు తెదేపా నాయకులు సిబి లత మాటను కలిపి దాటశారు.. ఏదేమైనా టిడిపిలో తెలంగాణ రాజకీయాలు తెలంగాణవే.. ఇక్కడి రాజకీయాలు ఇక్కడివే అన్నట్టు తేల్చేశారు కోట్ల సూరన్న.. ఈ కార్యక్రమంలో కోట్ల వర్గం తెదేపా నాయకులు గోనెగండ్ల ప్రభాకర్‌రెడ్డి, కదిరికోట ఆదెన్న, సుదాకర్‌శెట్టి, నాగిరెడ్డి, ఉప్పర ఆంజినేయులు, కందనాతి శీను, న్యాయవాది మల్లికార్జున, అల్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా దుకాణాదారుల నుండి నామమాత్రపు రుసుము వసూలు చేయాలి..టి.జి భరత్



టీజీ భరత్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న వ్యాపారులు

**కర్నూలు, మేజర్ న్యూస్ :** కర్నూలు నగరంలోని ఎస్టీబీసీ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసే బాణాసంచా దుకాణాదారుల నుండి అధిక మొత్తంలో రుసుము వసూలు చేయొద్దని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. మంగళవారం నగరంలోని మౌర్య ఇన్ లో పలువురు బాణాసంచా దుకాణాదారులు ఆయన్ను కలిశారు. బాణాసంచా స్టాల్స్ ఏర్పాటుచేసే తమ నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని వివరించారు. తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ నగరంలో ఎక్కడపడితే అక్కడ బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేస్తే ప్రమాదాలు జరుగుతాయన్న ఉద్దేశంతో దుకాణాలన్నీ ఎస్టీబీసీ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసే విధానం కొన్నేళ్లుగా ఉందన్నారు. అయితే ఇక్కడ కూడా నిబంధనలను అతిక్రమించి డబ్బులు వసూలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే జోక్యం చేసుకొని దుకాణాదారుల నుండి అక్రమ వసూళ్లు చేయకుండా నామమాత్రపు రుసుము వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తాను ఎమ్మెల్యే అయితే ఎలాంటి అక్రమ వసూళ్లు ఉండవని టి.జి భరత్ వారికి హామీ ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనల మేరకే నామమాత్రపు రుసుము పెడతామన్నారు. టి.జి భరత్‌ను కలిసిన వారిలో సందీప్, రమేష్, హరి, భువనేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.




## పురందేశ్వరీపై విమర్శలు సరి కాదు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరీపై వైసీపీ నాయకులు విమర్శలు చేయడం సరైంది కాదని బీజేపీ మైనార్టీ మోర్చ రాష్ట్ర నాయకులు సయ్యద్ ముక్తార్ బాష అన్నారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అక్రమ దోపిడిని ప్రజా క్షేత్రంలో పురందరేశ్వరీ ఎండగడుతున్నారన్నారు. తట్టుకోలేని వైసీపీ నాయకులు ఆమె పై విమర్శలు చేస్తున్నారన్నారు.

# స్పందన..ఏదీ పరిష్కారం..!

- న్యాయం కోసం ఎనిమిది నెలలుగా పోలీసుల చుట్టూ ప్రదక్షిణ
- బాధితులు ఆర్టీసి ఉద్యోగులు
- ప్రభుత్వ లక్ష్యం .. నీరుగారిన వైనం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్పందన కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రజా సమస్యలకు స్పందన వేదికగా పరిష్కార మార్గం వైపు అడుగులు వేసింది. ప్రభుత్వ లక్ష్యం ఘనంగా కనిపిస్తున్నా క్షేత్రస్థాయిలో స్పందన ఫిర్యాదులు నీరుగారుతున్నాయి. సమస్యల పరిష్కారం కోసం స్పందన ధరఖాస్తులు పరిష్కారం చూపకుండానే పరిష్కరించినట్లుగా చూపిస్తున్నారు. సమస్యకు పరిష్కారం లభిస్తుందని స్పందనను ఆశ్రయిస్తున్న బాధితులు న్యాయం జరుగకపోగా ఉన్నతాధికారుల నుంచి చీదరింపులను ఎదుర్కొంటున్నారు. నంద్యాల జిల్లాగా మారిన తర్వాత భూ వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది. కొందరు దళారులు లేని భూములను కొనుగోలు దారులకు అంటగడుతున్నారు. ప్రభుత్వ నిషేదిత జాబితాలో ఉన్న భూములు సైతం దర్జాగా రిజిస్ట్రేషన్లు జరిగిపోతున్నాయి. తాజాగా 2013లో కోర్టు ఉత్తర్వులతో నిషేదిత జాబితాలో ఉన్న ఒక సర్వే నెంబర్ పలువురి పేరిట రిజిస్ట్రేషన్లు జరిగాయి. రిజిస్ట్రేషన్లు ఉండటంతో నంద్యాల జిల్లాలోని పాణ్యం, గాజులపల్లె ప్రాంతాలకు చెందిన ఆర్టీసి కండెక్టర్లకు నిషేదిత జాబితాలోని 16 సెంట్ల స్థలాన్ని మహానంది మండలం తమ్మడపల్లె, నంద్యాల మండలం



స్పందన అర్జీ రశీదు పత్రం

అయ్యలూరుకు చెందిన ఇద్దరు మధ్యవర్తిత్వం జరిపి అంటగట్టారు. 2022వ సంవత్సరం జూన్‌లో కొనుగోలు చేసిన స్థలం కోర్టులో వివాదం నడుస్తుందని తెలుసుకున్న బాధితులు న్యాయం కోసం పోలీసు స్పందనను ఈ ఏడాది ఏప్రిల్‌లో ఆశ్రయించారు. 8 నెలలుగా న్యాయం కోసం బాధితులు పోలీసుల చుట్టు ప్రదక్షణ చేస్తున్నారు. న్యాయం జరుగకపోగా పోలీసు అధికారుల నుంచి సూటిపోటి మాటలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ స్పందన లక్ష్యం నీరుగారుతున్న వైనంపై మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది..

నంద్యాల జిల్లాలోని పాణ్యం మండల కేంద్రానికి చెందిన కుమ్మరి జయరాముడు మహానంది మండలం గాజులపల్లెకు చెందిన మీనిగ వెంకటరెడ్డిలు ఆర్టీసిలో కండెక్టర్లుగా విధులు



బాధితులు

నిర్వహిస్తున్నారు. 2022వ సంవత్సరంలో మహానంది మండలం తమ్మడపల్లెకు చెందిన భూపాల్‌రెడ్డి అతని మిత్రుడు నంద్యాల మండలం అయ్యలూరుకు చెందిన శేఖర్‌రెడ్డిల మధ్యవర్తిత్వంతో కానాల గ్రామ పోలి మేరలోని సర్వే నెంబర్ 1099-ఏ1-1ఏలో 16 సెంట్ల స్థలాన్ని నంద్యాల పట్టణానికి చెందిన సయ్యద్ ఖాజా పీరా, సయ్యద్ ఖాజా హుసేన్, సయ్యద్ మాబాష, నందికొట్కూరుకు చెందిన షేక్ సికిందర్‌ల నుంచి కొనుగోలు చేయించారు. సెంటు రూ.5లక్షల చొప్పునరూ.80 లక్షలకు విక్రయ ఖరారు జరిగింది. నాల్గవ వంతు రూ. 20 లక్షలు మధ్యవర్తుల ద్వారా చెల్లించారు. కొనుగోలు సమయంలో రూ. 30 లక్షలు అవసరమని విక్రయదారులు కొనుగోలు దారులకే చెప్పడంతో ఆ మొత్తం చెల్లించిన తర్వాత రిజి




స్థలంలో హెచ్చరిక బోర్డు

స్ట్రేషన్ చేయిస్తామని మాటగా చెప్పారు. విక్రయ ఖరారు సమయంలో 4 నెలలు అమ్మకం దారులు కొనుగోలు దారులకు వ్యవధి ఇచ్చారు. గడువు ముగిసే లోపే మిగిలిన రూ. 10 లక్షలు చెల్లించేందుకు కొనుగోలు దారులు ముందుకు వచ్చారు. మధ్యవర్తులు మాట దాటవేస్తూ వచ్చారు. రూ. 20 లక్షలు చెల్లించిన బాధితులకు అనుమానం రావడంతో సబ్‌రిజిస్ట్రర్ కార్యాలయంతోపాటు కోర్టు ద్వారా సమాచారం తెలుసుకున్నారు. ప్రభుత్వ నిషేదిత జాబితాలో సదరు సర్వే నెంబర్ ఉండటంతో బాధితులు మోసపోయామని గమనించి మధ్య వర్తులను ఆశ్రయించారు. అక్కడ న్యాయం జరుగకపోవడంతో ఈ ఏడాది ఏప్రిల్‌లో ఎస్పీ కార్యాలయంలో స్పందనను ఆశ్రయించారు. ఎస్పీ కార్యాలయం నుంచి ఫిర్యాదు నంద్యాల రూరల్ కార్యాలయానికి చేరింది. అమ్మకం దారులను పిలిపించిన పోలీసులు రెండు నెల లోగా అసలు, వడ్డీ చెల్లించాలని పంచాయతీ చేశారు. సమయం దాటినా న్యాయం జరుగక పోవడంతో సెప్టెంబర్ 4న మరోసారి ఎస్పీ కార్యాలయం స్పందనలో ఫిర్యాదు చేశారు. స్పందన ఫిర్యాదుకు 30 రోజుల్లోగా పరిష్కా రం చూపాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా నిర్ణయించింది. ఆ వ్యవధిలోగా స్పందనకు వచ్చిన ధరఖాస్తులకు అధికారుల విచారణ సమాచారాన్ని బాధితులకు అందించాలి. ఈ వ్యవహారంలో బాధితులను న్యాయం కోసం పోలీసుస్టేషన్ చుట్టూ తిరుగుతున్నారు. చివరకు పోలీసుల నుంచి పిలుపు అందక వెనుదిరుగుతున్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో స్పందనకు ధరఖాస్తు చేసుకుంటే న్యాయం జరుగుతుందని ఆశించిన బాధితులకు న్యాయం జరుగకపోగా మధ్యవర్తుల నుంచి బెదిరింపులు వస్తున్నట్లు బాధితులు మేజర్ న్యూస్‌కు తెలిపారు. నిషేదిత జాబితాలోని సర్వే నెంబర్ 2021 మే 19న సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ కావడం పలు అనుమానాలకు తావిస్తుంది. నష్టపోయి న బాధితులు తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.



మధ్యవర్తి భూపాల్‌రెడ్డి

# రాబోవు ఎన్నికల్లో పేదలు పెత్తందారులకు పోటీ

- పేదల పక్షాన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ
- అధికారం కోసం చంద్రబాబు అడ్డదారులు తొక్కుతారు
- బీసీలను మోసం చేసిన చంద్రబాబు
- చంద్రబాబు కోసమే పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టారు

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** 2024లో జరగబోవు ఎన్నికల్లో పేదలకు పెత్తందారులకు మధ్య పోటీ జరుగుతుందని, పేదల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉందని ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష అన్నారు. మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు వైకాపా ప్రభుత్వం హయాంలో మంచి జరిగిందని, ప్రజలకు ఓటు వేయాలని అడిగే హక్కు వైకాపాకే ఉందని ఆయన అన్నారు. ప్రజల ఆశీర్వాదంతోనే 2019లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, 2024 ప్రజలు మరోసారి ఆశీర్వదించి రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని తిరిగి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. రాయలసీమ జగనన్న అడ్డా, ఆళ్లగడ్డ గంగుల నాని అడ్డా అని, గంగుల నానిని ఆళ్లగడ్డలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, వచ్చే ఎన్నికల్లో గంగుల కుటుంబాన్ని ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ సామాజిక సాధికార యాత్రకు హాజరైన జన వాహిని చూస్తుంటే 2024లో తిరిగి వైకాపా అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం ఎంత దూరమైనా వెళ్తారని అన్నారు చంద్రబాబు కోసమే పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టారని, తెలుగుదేశం పార్టీ ఇబ్బంది పడినప్పుడల్లా పవన్ కళ్యాణ్ రోడ్డుపైకి వస్తారని ఎద్దేవాచేశారు. ఇక్కడ తెలుగుదేశంతో, తెలంగాణ ఎన్నికల్లో బిజెపితో పొత్తు పెట్టుకున్న ఘనత పవన్ కళ్యాణ్ దే అన్నారు. అధికారంలోనికి వచ్చేందుకు



సామాజిక సాధికార యాత్రలో మాట్లాడుతున్న మాజీ మంత్రి అనిల్ కుమార్

చంద్రబాబు అడ్డదారులు తొక్కుతారని, మాయమాటలు చెబుతారని, వాటిని నమ్మవద్దని ప్రజలను హెచ్చరించారు. మంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ నవరత్నాలతో పేదలందరికీ పేదలందరికీన్యాయం జరిగిందన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు అధికారం వైకాపా ప్రభుత్వంలోనే వచ్చిందన్నారు. చంద్రబాబు, లోకేష్ పాదయాత్ర చేస్తే రాష్ట్రమంతా ఏడారిగా మారుతుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని అన్నివర్గాల వారికి న్యాయం ముఖ్యమంత్రి జగన్ తోనే సాధ్యమని అన్నారు విజయనగరం ఎంపీ చంద్రశేఖర్ మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలతో వైఎస్ జగన్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదన్నారు రాష్ట్రంలోని అన్ని వర్గాలు వైఎస్ జగన్ వెంట నడుస్తున్నాయన్నారు. 2024లో తిరిగి వైకాపాకు పట్టం కట్టాలని ప్రజలను కోరారు. ఏపీ జిల్లా వనరుల శాఖ గౌరవ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డలో బస్సు యాత్ర సందర్భంగా వరుణుడు కరుణించారన్నారు. సాధికారిక బస్సు యాత్ర తోనే ఎన్నికల శంఖారావం ప్రారంభమైందన్నారు. ప్రతి గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తున్నామని ఇంకా ఏమైనా ఉంటే తాను, తన తనయుడు గంగుల నాని దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని భరోసాఇచ్చారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని కార్యక్రమాలు రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని కితాబు ఇచ్చారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ప్రతి పేదవాడు లబ్ధి పొందుతున్నది వైకాపా హయాంలోనే అని అన్నారు. ఎమ్మెల్యే గంగుల నాని మాట్లాడుతూ పెద్ద ఎత్తున మంచి మనసుతో తనను 2019లోఆశీర్వదించి సేవ చేసే భాగ్యం కల్పించాలని అన్నారు. ప్రజలు మాకు ఇచ్చిన అవకాశం తోనే నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి సంక్షేమ ఫలాలు అందేలా చేశామన్నారు. గతంలో ఇలాంటి కార్యక్రమాలు ఏ ప్రభుత్వమైనా చేసిందా అని ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వారిని బ్యాక్ బోన్ గా అందలం ఎక్కించాలన్నారు. చంద్రబాబు ఇచ్చే హామీలు ఎలా ఉంటాయన్నది ప్రజలకు చక్కగా పిట్ట కథతో వివరించారు. బాబు ఉచ్చులోపడవద్దని ఆయన ప్రజలకు సూచించారు మంచి మనస్సుతో తనను ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు. నంద్యాల ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి, ఆళ్లగడ్డ నియోజకవర్గ ఇంచార్జి నరసింహారెడ్డి, విజ య డైరీ చైర్మన్ ఎస్వి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనా ర్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్, ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోపవరం నరసింహారెడ్డి, ఆళ్లగడ్డ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్,కౌన్సిలర్ గొట్లూరుసుధాకర్ రెడ్డి, సమాజ సేవకులు ఆజాద్, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వరలక్ష్మి , ఏపీ జలవనరుల శాఖ డైరెక్టర్ కర్రా గిరిజ, హర్షవర్ధన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.